REGD. NO. M. 3152

6-11-53 శుక్రవారం

ESTD: 1930

జమీన్‌రైతు

THE ZAMIN RYOT. NELLORE.

2 అణాలు

సంపుటి 25	మేనేజింగ్ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి	సంచిక 45

ద్వారం వారికి పౌరసన్మానం

నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్ తీర్మానం

8 తేది గోదావరి వరద బాధితుల నిధి సహాయార్థం జరిగే పాట కచ్చేరి సందర్భంలో నెల్లూరుకు వస్తున్న సంగీత కళాప్రపూర్ణ శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడుగారికి పౌర సన్మానం చేయుటకు 4 తేది జరిగిన అత్యవసర సమావేశంలో మునిసిపల్ కౌన్సిల్ తీర్మానించింది. వైస్‌ఛైర్మన్ మహబూబ్ ఖాన్ సాహెబుగారు అధ్యక్షత వహించారు. బచ్చు పాపయ్య శెట్టిగారి మరణానికి సంతాపం ప్రకటింపబడింది.

లోక్‌పార్టీసహకారానికి పంతులుగారి ప్రయత్నం

రాజధానివిషయంలోవున్న అనుమానాలుతీరగా గౌతు లచ్చన్నగారు మంత్రివర్గంలోచేరే అవకాశం

"...ఒక్క రాజధాని ప్రశ్నను మినహాయిస్తే, యిప్పుడు మంత్రివర్గము, లోక్‌పార్టీ మధ్య చెప్పుకోదగిన అభిప్రాయ బేధాలు లేవు. దీనినే మరొకవిధంగా చెప్పవలసివస్తే రాజధాని పునఃపరిశీలనావకాశం కల్గించి, సభ్యులకు స్వేచ్ఛయిస్తే మంత్రివర్గంతో సహకరించడానికిగాని, మంత్రివర్గంలో లోక్‌పార్టీ గూడా చేరడానికిగాని ఎలాంటి అభ్యంతరమూ వుండబోదని మనం వూహించుకోవచ్చునేమో!....అందువల్ల రాజధాని సమస్యకు మంత్రివర్గము ముడిపెట్టుకోకుంటే వుత్తమంగా వుంటుంది. ఆ సమస్యను ముడిపెట్టుకోవలసిన అవసరంగూడాలేదు. ఇప్పుడు యీ విషయంలో స్వేచ్ఛనిస్తే, లోక్‌పార్టీ గూడా మంత్రివర్గంతో సహకరించే అవకాశాలుంటాయేమో!..."

గతవారం భావతరంగాలలో పై అభిప్రాయాన్ని మేము వెలిబుచ్చాము. రాజధాని సమస్యపై ముఖ్యమంత్రి ప్రకాశంపంతులుగారు దీనికి మంత్రివర్గంతో సంబంధముండదు, రాజధాని ఎచ్చటున్నా పరవాలేదనే అభిప్రాయం ప్రకటించగానే, యితరుల ఆంధ్రరాజకీయాలలో పొడచూపిన నైరాశ్య వాతావరణం చాలవరకు తొలగింది. గతవారం మేము వూహించినట్లుగానే యీరోజు కర్నూలు నుండి వచ్చిన వార్తలనుబట్టి లోక్‌పార్టీ మంత్రివర్గానికి కొంత సన్నిహిత మవుతున్నది.



నేడో రేపో మంత్రిగా ప్రమాణం స్వీకరించబోతున్న శ్రీ గౌతు లచ్చన్న

శ్రీ లచ్చన్నగారు సాధ్యమైనంతవరకు మంత్రివర్గంలో చేరవచ్చునని తెలుస్తున్నది. ప్రమాణ స్వీకారంకూడా రేపో మాపో అంటున్నారు.

లోక్‌పార్టీని మంత్రివర్గంలోకి తీసుకోవాలనే ప్రయత్నానికి తిరుగా చర్యతీసుకున్నది ప్రకాశంపంతులుగారే. బహుశా దీనికి అంతరంగికంగా సంజీవరెడ్డిగారి సమ్మతికూడా వుంటుందని మా అభిప్రాయం. రాజకీయాలలో వ్యక్తిగత ఈర్ష్యలు, పట్టింపులు పనికిరావు. ఎంత విశాలభావాన్ని, రాజకీయతంత్రజ్ఞతను ప్రదర్శించి వ్యవహరిస్తే అంత ఐక్యభావం పెంపొందుటకు అవకాశముంటుంది. రాజకీయాలలో యీనాడున్న స్పర్థలు రేపుండబోవు. యీనాడు శత్రువైనవాడు రేపు మిత్రుడు కావచ్చు. అందువల్ల సమరసంగా వ్యవహారాలు చక్కదిద్దుకొని, రాష్ట్ర అభ్యుదయంపట్ల ఐక్యకృషిని సాగించడం ముఖ్యం. ఈనాటికైనా మూడు ప్రజాస్వామ్యపార్టీల ఐక్యతకు హృదయపూర్వకంగా కృషిజరుగుతున్నందుకు మేమెంతో సంతోషిస్తున్నాము. ఈ ఐక్యతే అక్టోబరు 1 తేదినాడు ప్రస్ఫుటమైయుంటే, ఆంధ్రదేశంలో వాతావరణం యింత నిస్పృహతో కూడినదిగాక, ఎంతో ఉత్సాహజనకంగా వుండేది. రాష్ట్రావతరించిందనే ఆనందం, ప్రజాస్వామిక మంత్రివర్గం ఏర్పడిందనే సంతోషం కలిగి, ప్రజలలోని అన్నివర్గాలలో సహకారభావం పెంపొందివుండేది. ఆలస్యంగానైనా యీ కృషి హృదయపూర్వకంగా జరగడం ముదావహం. ఈదఫా యీ ప్రయత్నం విఫలం కాకూడదని మేము కోరుతున్నాము.

చందాలెగగొట్టిన పెద్దలు

కళ్ళేపూడి వెంకురెడ్డిగారు

కోలవల్లి–రాపూరుతాలూకా

కోరినప్రకారం 24-12-47 నుండి 8-7-49 వరకు పత్రిక పంపాము. చందాకొరకు 12 కార్డులు వ్రాశాము. ఆరు వి. పి. లు పంపాము. సమాధానం లేదు. రావలసిన రూ 13 ల 1 అణా యీనాటికి పంపలేదు. ఈ విధంగా పత్రికలను వేధిస్తే అవి బ్రతికేదెట్లా? దయచేసి యిప్పటికైనా పై మొత్తాన్నిపంపి సాయపడగోరుతాము.

—మేనేజరు జ॥ రై॥

లలో ఏలాంటి నిర్ణయమూ చేయలేదు. సంజీవరెడ్డిగారుమాత్రం యీదఫా తప్పుకోగలరని మనం భావించవచ్చు. ప్రస్తావనలో వున్న గోపాలరెడ్డి, కళా వెంకట్రావు, కల్లూరు చంద్రమౌళిగారలలో చంద్రమౌళిగారు అనారోగ్య కారణాలవల్ల యీ బాధ్యతను స్వీకరించుటకు సిద్ధంగాలేరని తెలుస్తున్నది. రాష్ట్రకాంగ్రెస్ సభ్యులలో ముఖ్యులు పెక్కుమంది గోపాలరెడ్డి పేరునే సూచిస్తున్నారు. అందువల్ల యీ

కాంగ్రెస్‌అధ్యక్షుడు గోపాలరెడ్డి

మనలోవున్న తారతమ్యాలను దృష్టిలోవుంచుకొని చిన్న విభేదాలను విస్మరించవలెనని యిరువర్గాలను మేము కోరుతున్నాము.

స్థానానికి గోపాలరెడ్డిగారు తప్పక ఎన్నుకోబడగలరని రాజకీయజ్ఞులు జోస్యంచెప్తున్నారు.

❊

ఆంధ్రకాంగ్రెస్ అధ్యక్షత

అల్లూరి సత్యనారాయణరాజుగారి పేరు కేవలం వదంతిమాత్రమేనని ఆయన ప్రకటించారు. ఈ విషయమై కార్యవర్గం కర్నూ

❊

స్టేట్‌కౌన్సిల్ సభ్యత్వాలు

ఆంధ్రరాష్ట్ర నిర్మాణంతో ఎక్కువవచ్చిన మూడు స్టేట్ కౌన్సిల్ సభ్యత్వాలలో ఒకదానికి కాళహస్తిరాజా గారి సభ్యత్వానికి

(మిగత 6 పేజీలో)

ముదివర్తి ఖూనీకేసులో ఒకరికి ఉరి; ఇద్దరికి ద్వీపాంతరవాసం!

—నెల్లూరు సెషన్సుజడ్జి తీర్పు

కోవూరుతాలూకా ముదివర్తిలో 31–5–53 తేది రాత్రి గోడా వర్సయ్య, ఆతని కుమారుడు పుల్లయ్య అను యిద్దరు హరిజనులను హత్యచేసిన సందర్భములో మోదేగుంట వెంకయ్య, నన్నం దాసరిగాడు, ముట్టింబాక పుల్లయ్యలపై యిండియన్ పీనల్‌కోడు 302, 34 సెక్షన్లక్రింద ఒకనేరాన్ని, గోడా వర్సయ్యను వుద్దేశపూర్వకంగా చంపినందుకు ఐ. పి. సి. 304, 34 సెక్షన్లక్రింద మరొక నేరాన్ని మోపుతూ కేసుపెట్టబడింది.

ఈ కేసు నెల్లూరు సెషన్సుకోర్టులో విచారణ జరిగి 3 తేది జడ్జిమెంటు చెప్పబడింది. మొదటి చార్జిక్రింద ముగ్గురు ముద్దయిలకూ ద్వీపాంతరవాస శిక్షయున్నూ, రెండవ చార్జిక్రింద మోదేగుంట వెంకయ్యకు ఉరిశిక్ష, తక్కిన యిద్దరికీ ద్వీపాంతరవాస శిక్షవిధిస్తూ, రెండుశిక్షలు ఏకకాలమందు అనుభవించునట్లు వుత్తర్వు గావించిరి.

చంపబడ్డవారూ – నేరస్తులూ ఇరువురూ హరిజనులే.

—మా. వి.

పెండ్లిపిలుపు

మీకు నచ్చిన రకంలో – అందంగా – ఆకర్షణీయంగా పెళ్లిపత్రికలు సకాలానికి అచ్చువేసి యివ్వగలం. అన్ని రకాల అచ్చుపనులకు మా ప్రెస్‌కు విచ్చేయండి.

జమీన్‌రైతు పవర్ ప్రెస్ – నెల్లూరు

నవ్యాంధ్ర ప్రభుత్వానికి సూచనలు ★★★

ప్రచారానికి అమోఘసాధనమైన చిత్రకళను ప్రోత్సహించాలె

ఈ అక్టోబరు ఒకటవ తేదీన ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది. తెలుగువాడి చిరకాలపు కలను సాకారం చేస్తూ ఆంధ్రరాష్ట్రావతరణకి గత ముప్పయి సంవత్సరాలనుంచీ అఖండమైన కృషి చేసిన ఆయా నేతలకి నా జోహారులు. రాష్ట్ర సిద్ధికోసం, పోరాడుతూ చచ్చిన మహానుభావులందరికీ నా నమోవాకాలు.

తెలుగు ప్రభుత్వం ఏర్పడింది. తెలుగు నేలలో తెలుగువాడు కూడు, గుడ్డ, గుడిశ, ఉద్యోగాలతో సుఖసంతోషాలు అనుభవించాలి. ఏ ప్రభుత్వం వచ్చినా, ఎవరు ప్రధాని అయినా తెలుగువాడికి ఈ నాలుగు విషయాల్లోనూ లోపం రాకుండా చూడాల్సిన గురుతర బాధ్యతని విస్మరించి సంచరించకూడదు. ఇందుకు ముఖ్యంగా కృషి జరగాలి. కథకాలు కేవలం పురోగమించాలి.

చలనచిత్రం అమోఘమైన ప్రచారసాధనం. స్వాతంత్ర్యం పొందిన చాలా దేశాలు ఈ చలనచిత్రకళని ఎంతగానో వినియోగించుకొని - ఎన్నో విధాల లాభాల్ని పొందేయి. వార్తా పత్రిక, రేడియోలని మించిన ఈ ప్రచారసాధనాన్ని తెలుగు ప్రభుత్వంకూడా వినియోగించుకొని - తన పథకాల త్వరితగతి పురోగమనాన్ని ఎందుకు సాధించుకోకూడదూ అని సూటిగా ప్రభుత్వాన్నే ప్రశ్నిస్తున్నాను.

చలనచిత్రాలద్వారా తెలుగుభూమి, ఎంతగానో శోభించగలదు. ప్రత్యేకం, చలనచిత్రనిర్మాణశాఖని తెలుగుప్రభుత్వం స్థాపించి నిర్మాణాత్మకమైన కృషిని చెయ్యడం చాలా అవసరం. ప్రస్తుతం ఉన్న కొంతమంది టెక్నీషియన్లని, ఆర్టిస్టుల్ని తీసుకొని ఒక ఫిలింకేంద్రాన్ని ఏర్పాటు చెయ్యాలి. నేటి చలనచిత్ర పారిశ్రామికులపై ఈ భారాన్ని మోపడం మంచిది కాదని హెచ్చరిస్తున్నాను. నేటి చలనచిత్ర పరిస్థితుల సింహావలోకనమే ఈ హెచ్చరిక చెయ్యడానికి కారణం.

ఈ ప్రభుత్వ ఫిలింకేంద్రం ఈ క్రింది ఉదాహరించిన చతుర్విధాన చిత్రనిర్మాణానికి పూనుకోవల్సిందని 'జమీన్ రైతు' కోరుతూవుంది.

పిల్లలచిత్రాలు

నేటి పిల్లలు రేపటిపౌరులు. రేపటి పౌరుల్ని చక్కదిద్దాల్సిన బాధ్యత నేటి పౌరుల మీదా, ప్రభుత్వంమీదా ఉన్నది. భావిపౌరుల్ని ఉజ్జ్వలితులుగా తయారు చెయ్యడంలో చలనచిత్రం గొప్పగా ఉపకరిస్తుంది.

ఆంధ్రుల్లో అనైక్యతా జాడ్యంవుంది. భావి పౌరులనయినా దీనినుండి మనం రక్షించుకుందాం. ఐక్యతాప్రబోధకమైన కథల్ని చిన్న చిన్న చిత్రాలుగా తీసి—ఆ చిన్న హృదయాలకి రూపురేఖలున్న నవ్యవిధానంలో రూపొందేటట్లు చూసుకోవాలి. చిన్న వయస్సు నుంచీ అనైక్యతా నిర్మూలనకి మనం పునాది వెయ్యాల్సివుంది. వినోద కాలక్షేపాలకీ, పిల్లల బుద్ధుల్ని వికసించడానికీ; హాయిగా తియ్యగా నవ్వడానికీ; సద్వర్తనని, మంచి అలవాట్లని నేర్పడానికీ; సభ్యతా సంస్కారాలను కలగ చెయ్యడానికి-తగిన పిల్లల చిత్రాల్ని తెలుగు ప్రభుత్వ ఫిలింకేంద్రం ఉత్పత్తి చెయ్యాలి. ఆది వారం ఉదయం కాని, శనివారం ఉదయం కాని ఏడు సంవత్సరాలు మొదలు పన్నెండేళ్ళ లోపు వాళ్ళందరూ ఈ చిత్రాల్ని ఉచితంగానూ తక్కువ ధరకుగానూ చూసేఏర్పాట్లు జరగాలి. థియేటర్లు, ఎలిమెంటరీ స్కూళ్ళు, పాఠశాలలు మొదలైన సంస్థల తోడ్పాటుతో ప్రభుత్వం ఈపనిని దిగ్విజయంగా కొనసాగించగలదు. లేదా 16 M. M. ప్రొజెక్టర్లద్వారా ఏ పాఠశాల ఆవరణలో ఈ చిన్నపిల్లల చిత్రాల్ని వారానికి ఒక్కొక్కసారిగ ప్రదర్శిస్తూ - జట్టులు జట్టులుగా పిల్లల్ని పంపించడమన్నా చెయ్యాలి.

మొక్కగా ఉన్నప్పుడే ఇష్టంవచ్చినట్లు వంచవచ్చు, మ్రానుఅయింతర్వాత ఎంతమాత్రం వంచలేముకదా. అలానే చిన్న మనస్సులో - మంచి పరిధిని లేటు చిన్న నాటినుంచి కృషి చెయ్యాలి. లేలేతమనస్సుని - ఋజుమార్గంలోనే ఉంచడానికి పిల్లలచిత్రాలు ఎంతో దోహదంచేస్తాయి.

విద్యార్థుల చిత్రాలు

పాశ్చాత్య దేశాలలో విద్యార్థులకోసం ప్రత్యేకంగా చిత్రాలు నిర్మించబడి. విద్యార్థి జీవితాన్ని ఉద్దీపింపచేసి, బుద్ధుల్ని ఎంతగానో సానబడతాయి. విద్యాశాఖ లన్నింటిలోనూ ఈ చిత్రాలు తయారయి ఉన్నాయి. కాని మనదేశంలో మాత్రం......ఇంజనీరింగ్, వైద్యం, పరిశ్రమలు, సాహిత్యం, కళలు, చరిత్ర ఒకటేమిటి విద్యార్థుల ఉత్తరోత్తరం అవసరం అన్ని విద్యాశాఖలలోనూ ప్రత్యేక చిత్ర

> ### చిత్రజగత్
> — మల్హార్ —

నిర్మాణంజరగాలి. ఎన్నో సంవత్సరాల్ని ప్రస్తుత విద్యావిధానం మింగి విద్యార్థి వయస్సుని జీవితాన్ని మలిమిచేస్తోంది.

విద్యార్థి మెదడుని కృతిచెయ్యగలిగే చలనచిత్రాన్ని రూపొందించుకో గలిగినవాడు. నిజంగా తెలుగు విద్యార్థి అదృష్టవంతుడే అవగలడు. చిత్రాలద్వారా విద్యాబోధన చాలా త్వరితగతిని జరగగలదన్న నమ్మకం నాకుంది. నేర్పరులయిన అధ్యాపకులు చేతిమీద, మంచి నేర్పరులయిన సాంకేతిక నిపుణుల చేతిమీద, ఈ విద్యార్థుల చిత్రాల నిర్మాణం జరగాల్సి ఉంది. పెద్దపెద్ద అవసరాల్ని, శిల్పకళా క్షేత్రాల్ని, సంగీత, నాట్యకళాదుల్ని, ఇంజనీరింగు పనితనాన్ని, వివిధ పరిశ్రమల ఉత్పత్తి విధానాల్ని, మొదలైన అన్ని విద్యావ్యాసంగాల్ని చెప్పాలంటే ఎక్కువంటే 'లైబ్రరీగా' భద్రపరచి తెలుగు విద్యార్థి జీవిత వికాసానికి తోడ్పడటం అవసరం. విద్యార్థిలో నైతిక రుజువర్తన పాదుకోల్పడానికి, సుశిక్షణ గరపడానికి, చలనచిత్రం ఉపయుక్తం అవుతుంది.

విద్యార్థులకోసం ప్రత్యేకం చిత్రాలు నిర్మించబడడంవల్ల ఉన్న ప్రయోజనాలు ఇన్నీ అన్నీ కావు. వీటినిబట్టి ప్రభుత్వ చలనచిత్ర కేంద్రం గ్రహించాలి.

వయోజనుల చిత్రాలు

రైతులు, కూలీలు మొదలైన అన్నితరగతులవారూ వయోజనులుగానే తీసుకొని వ్రాస్తున్నాను. వయోజనులలోని నిరక్షరాస్యతని మాపడానికి, మనప్రభుత్వం చలనచిత్రాన్ని ఉపయోగించవచ్చు. పాడిపంటలు - పనిముట్లు ప్రయోజనాలు, ఋతుపవనాలు, ఎరువులు మొదలైనవాటికి సంబంధించిన విజ్ఞానాన్ని అందించడంకోసం వయోజన చిత్రనిర్మాణం జరగాలి. వృత్తి విద్యావిషయ ప్రబోధం, మద్యనిషేధం, మూఢాచార నిర్మూలనం, సైనిక, నావిక, విమానవిషయాలు—వయోజనులకి చలనచిత్రంద్వారా సులభంగా అవగాహనం అవుతాయి.

మహిళల చిత్రాలు

జాతి యొక్క జీవనవికాసం - ఆజాతి స్త్రీల అభ్యుదయంమీదే ఆధారపడివుంది. స్త్రీలు వంటయింటి కుందేళ్లగాను, పిల్లల్ని కనే యంత్రాలుగానూ వున్నన్నాళ్లు జాతిజీవనం సర్వతోముఖ వికాసాన్ని పొందలేదు.

స్త్రీ తన సమస్యల్ని తానుగా పరిష్కరించుకోగలిగేటటువంటి విజ్ఞతని ప్రదర్శించగలగాలి. మహిళాభ్యుదయ చిత్రనిర్మాణం సామాన్యమైన పనికాదు. ఎంతో బాధ్యత తీసుకొని ఈ రంగంలోకి దిగాలి.

వ్యభిచార నిర్మూలనకోసం తీసిన చిత్రాలు స్త్రీ హృదయాన్ని మార్పుచేసితీరతాయి.

(1) గృహనిర్వహణ – పొదుపు భద్రత
(2) ఆచారాలు – శిశుపోషణ
(3) క్లబ్బులు – వ్యాయామం
(4) అందచందాలు – ఆరోగ్యనియమాలు

మొదలైన చాలా అంశాల్ని చిత్రాలుగా అందించి, మహిళా మహాభ్యుదయానికి – ప్రభుత్వ ఫిలింకేంద్రం కృషిచెయ్యాలి.

పెద్దలకి మనవి

తెలుగుప్రభుత్వం – కొత్తపథకాలు వేసుకొనే సమయంలో తేమ సూచిస్తున్న ఈ ఫిలింకేంద్రంగురించికూడా కొంచం యోచించడం మంచిది. 'అర్థియార్' చిత్రంమీద నొప్పులప్రాయాలనిచ్చిన రాజకీయనేతలు - ఈ సూచనవిషయం ఆలోచించడం అవసరం.

తెలుగుప్రభుత్వం - చలనచిత్ర ప్రయోజనాన్ని గుర్తించి - దానిని సరియైన విధానంలో ఉపయోగించుకుంటే - తెలుగులకి ఎంతో మేలు చేకూరుతుంది.

ఇది సత్యం. కేవలమ్మే సత్యం.

పిల్లలరాజ్యం

★ రామానాయుడు ★

మాకేగన స్వరాజ్యంవస్తే
మాచేతికి అధికారంయిస్తే
క్రిందమొదలు పైవరకులన్నీ
అందనుగానే తీర్చేస్తాం.

బడిపంతుళ్ల ను తయారుచేస్తాం
పుడుకుడుకు పువదేశాలిస్తాం
సత్యం ధర్మం పాలించాల
నీతి నియమము విక్కించాల.

పొగ మున్నగునవి త్రాగగూడదు
పొడుము గిడుము పీల్చగూడదు
ఆదర్శంబగు ఆయ్యావార్లనే
ఆదిలోనె సృష్టిస్తామిందుకు

కట్టడాలకడ చారిస్తాం
బెల్లక్రిందనే కూలేస్తాం
దాంబికరహితం నేర్పిస్తాం
డాంబాలన్నీ తీసేస్తాం.

బడిపిల్లలకు జీతంలేదు
బడిపంతుళ్ల కు బాధాలేదు
కూటికి గుడ్డకు కరవెక్కడిది?
కూటసాక్ష్యముకు తావెక్కడిది?

తెలుగు సంస్కృతం హిందీ ప్రథమం,
తీరికవుంటే యింగ్లీ షథమం
వ్యవసాయానికి ప్రథమస్థానం
కాయకష్టమున కదిసోపానం.

పేకపనే బడి బెట్టిస్తాం
యెండల్లోన మూసేస్తాం
బల్లబుకుర్చీ లావలవెట్టి
పద్మాసనమును బెట్టిస్తాం.

చదువు సాము చెప్పిస్తాం
నరియగునద్దతి నేర్పిస్తాం
అల్లరి చిల్లరి పనులనుజేస్తే
చల్లగవైటకు నెట్టేస్తాం.

సిగిరెట్ బీడీ మున్నగువాటిని
స్త్రిక్టుగాని ప్రొహిబిట్ చేస్తాం
కాదుగూడదని వకరాల్పడితే
కాలుదట్టి లాగేసేస్తాం.

ఉన్నతవిద్య బోధిస్తాం
ఉన్నతభావా లెక్కిస్తాం
త్యాగం శీలం అన్నీనేర్పి
రోగపీడను తరిమేస్తాం.

దేశభక్తిని బోధిస్తాం
దేశగౌరమ సాధిస్తాం
దేశంకోసం ప్రాణాలిచ్చే
దివ్యమూర్తుల సృష్టిస్తాం.

ఉత్తమమవద్దకు లాదేస్తాం
కొత్తపౌరులగ తయారుచేస్తాం
ఆదర్శంగా ప్రపంచమంతకు
అమృతమూర్తుల వింపేస్తాం.

రాజకీయము దిద్దేస్తాం
రద్దూ చెద్దరు మాపేస్తాం
త్యాగమూర్తులతో మంత్రిపదవులు
దివ్యముగానే తీర్చేస్తాం.

వినయము ఆడకువ నేర్పిస్తాం
విద్యకు గౌరవమిప్పిస్తాం
యిహ పర సాధకులనుగా జేసి
యిండ్లకు అపల పంపిస్తాం.

దైవభక్తిని నేర్పిస్తాం
దైవము తానని చూపిస్తాం
పాపభీతిని కలుగగజేసి
పరమపూజ్యులుగ జేసేస్తాం.

గాంధీబోధలు వివిపిస్తాం
గర్వముకిందకు లాగేస్తాం
సత్యాహింసల బలమునుజూపి
సమరభయంబును తీసేస్తా.

["మాదంతా తెనుగుపటాలం
-ఏదైనా పహించజాలం" అంటారు.]

గయానా పీపుల్స్ పార్టీ మన కాంగ్రెస్ లాంటిదే!

బ్రిటిష్ నిరంకుశ విధానం అచ్చట కొనసాగడం మనం సమర్థించలేము!

దక్షిణ అమెరికా — వి:ఒలడిన బ్రిటిష్ గయానా ప్రధానమంత్రి డాక్టర్ జెడ్డీజగన్ ఇండియాను త్వరలో సందర్శించబోతున్నారు. డాక్టర్ జగన్ ఎవ్వరు? అతనెటువంటి మనిషి? గయానాలో యిటీవల రాజ్యాంగం రద్దుచేయడానికి కారణాలేమిటి? మనం తెలిసికోవాల్సివుంది. గయానా బ్రిటిషువారి వలసదేశం. ఆ దేశంలో 1,97,696 తూర్పుయిండియనులు, 1,58,940 మంది ఆఫ్రికనులు, 8713 మంది పోర్చుగీసువారు, 3865 మంది ఇతర యూరపు ఖండవాసులు అచ్చట నివసిస్తున్నారు. తూర్పు ఇండియనులంతా ఇండియానుంచి వలసవెళ్లినవారే. గయానా జనాభాలో వారు అత్యధిక సంఖ్యాకులుగా వున్నందువల్ల బ్రిటిష్ గయానాలో రాజ్యాంగ సంస్కరణల కొరకై ఆందోళన సాగించుతూ వచ్చిరి. వలసవెళ్లిన భారతీయ ప్రతినిధులే గయానా ఎక్జిక్యూటివ్ కౌన్సిల్లో అధిక సంఖ్యాకులు. కాని వలస రాజ్యాధిపతులు దీనిని సహించలేక వారు అంతర్యుద్ధాన్ని రెచ్చగొట్టుతున్నారని, కమ్యూనిస్టు ప్రేరేపితులని నిందించే స్థితికి దిగజారి రాజ్యాంగాన్నే రద్దుచేసి నియంతృత్వ పాలనను కొనసాగిస్తున్నారు. మలాన్ జాత్యహంకార విధానం గయానాలో కూడా అనుసరించగల పరిస్థితులకు దారితీస్తున్నవి. ఇది అత్యంత ప్రమాదకరమైన విషయం.

జగన్ వయస్సు 35 సంవత్సరాలు. అతని తండ్రి ఇండియానుంచి గయానాకు వలసవెళ్లినవాడు. అమెరికా వెళ్లి దంతవైద్యంలో, సోషియాలజీలో పట్టభద్రుడై డాక్టర్ బిరుదం పొందాడు. అమెరికాలో వున్నప్పుడే జానెట్ అనే అమెరికన్ స్త్రీని పెండ్లాడాడు. ఆమె యంతకుముందు కమ్యూనిస్టుపార్టీ సభ్యురాలు. ఇప్పటికీ ఆమెకు కమ్యూనిస్టులతో కొన్ని సంబంధాలున్నాయట. పీపుల్స్ ప్రోగ్రెసివ్ పార్టీ కార్యదర్శినిగా పార్టీ పాలసీలలోను, కార్యాచరణలోను ఆమె ప్రధానపాత్ర నిర్వహిస్తున్నది. జగన్ లండన్ రాకసందర్భంలో బ్రిటిష్ కమ్యూనిస్టు దినపత్రిక ప్రోగ్రామ్ నిర్ణయించడంలో వివిధ రాజకీయవర్గాల్లో జగన్ను గూర్చి సందేహాలు పొడమినవి. కాని పీపుల్స్ ప్రోగ్రెసివ్ పార్టీ కాని, దాని ప్రతినిధులైన జగన్ మంత్రివర్గం కాని కమ్యూనిస్టులు కారు.

మన కాంగ్రెసుపార్టీవలె పీపుల్స్ ప్రోగ్రెసివ్ పార్టీ జాతీయ సాంప్రదాయాల్లో పుట్టిపెరిగినట్టిది. దానికి కమ్యూనిస్టు రంగుపూయడం, వాస్తవ పరిస్థితులను మరుగుపరచడం. గయానాలో బ్రిటిష్ వలస నిరంకుశ విధానాన్ని యథాతథంగా కొనసాగించడం తప్పు చేయరాదు. గయానా ప్రజలు యిప్పటివరకు పోరాడి సాధించిన రాజకీయ హక్కులకు నీళ్లు వదలవలసి వస్తుంది. మలాన్ రాజ్యం గయానాకు ప్రాకిపోతుంది.

బ్రిటిష్ గయానాలో రాజ్యాంగం రద్దుగావించడం గూర్చి ఇండియా విదేశాంగశాఖవైఖరి ఏమిటో ఇప్పటివరకు స్పష్టం గావించబడలేదు. వ్యక్తిగతం ఆహ్వానంలేనప్పటికి డాక్టర్ జగన్ ఇండియా పార్లమెంటులో ప్రవేశించుటకు అనుమతిపొందారని, కాని ప్రభుత్వం అందుకు ఒప్పుకోవడం సందేహమని తెలియవస్తున్నది. మన పార్లమెంటులో ఇండో-ఏషియా ప్రధాని పునర్విమర్శించడం, ఇటీవల అమెరికా కాంగ్రెసుసభలో నెహ్రూను పునర్విమర్శించడం జరిగినప్పుడు, మన రక్తంలో రక్తం, మన మాంసంలో మాంసం వంటి జగన్ కు కూడా అలాంటి అవకాశం కలుగజేయుటంలో ఆక్షేపణ వుండవలసిన పనిలేదు.

★

★ నోబెల్ బహుమానాలు : కాశ్మీర్ భూసంస్కరణలు ★

నోబెల్ శాంతిబహుమతులు

నోబెల్ శాంతిబహుమతులు ఆశ్చర్యకరమైనట్టివి. 1952, 1953 సంవత్సరాలకై ఈ బహుమతులు ఒక ఫ్రెంచి దేశస్థునికి, ఒక అమెరికా దేశస్థునకు ఒసంగబడినవి. ఈ ఫ్రెంచి దేశస్థుడు డాక్టర్ ఆల్బర్టు స్క్వైట్జరు, అమెరికా దేశస్థుడు జనరల్ జార్జిమార్షల్. ఇరువురూ దాదా బుద్ధిజీవులతెగవారే. స్క్వయిట్జర్ వృత్తిరీత్యా డాక్టరు, మత ప్రబోధకుడుగా ఎన్నికయ్యాడు. స్వభావసిద్ధంగా వేదాంతికూడా. సంగీత కళలో అందెవేసిన చెయ్యి. యూరపుఖండంలో పేరు ప్రఖ్యాతులున్న వ్యక్తి. ఇహ జార్జిమార్షల్ సైనికుడుగావుండి గొప్ప రాజకీయవేత్తగా మారినట్టివాడు. రెండవ ప్రపంచయుద్ధంలో యూరపుపై దండయాత్రకు తోడ్పడ్డాడు. రూజ్వెల్టు అనంతరం యుద్ధతంత్రజ్ఞుల్లో ప్రథమశ్రేణికి చెందినవాడు. ప్రజాస్వామ్య ప్రపంచంలోని గొప్ప యుద్ధతంత్రజ్ఞులలో నొకడు. ఈ బహుమతులకు యిరువురు అర్హులే.

విచిత్రమైన విషయమేమిటంటే, ఈ నోబెల్ బహుమతులకు నిధిని ఏర్పరచిన వ్యక్తి వృత్తిరీత్యా, శాంతి కృషికిగాక యుద్ధానికి దగ్గర సంబంధమున్నవాడు. ఈ బహుమతులు ఆల్ఫ్రెడ్ నోబెల్ అనే వ్యక్తి పేర యివ్వబడుతున్నాయి. ఇతడు డైనమైట్ కనుగొన్న శాస్త్రజ్ఞుడు. ఇతడు ప్రత్యేకంగా నైట్రోగ్లిజరిన్ కు సంబంధించి పేలుడు మందులనుగూర్చి జీవితపర్యంతం పరిశోధన గావించాడు. 1862 లో ఒక మిశ్రమాన్ని తయారుచేసి దానికి డైనమైట్ అని పేటెంటుచేశాడు. ఇతడు జిలాటిన్, బాలిస్టయిటులనుకూడ కనుగొన్నాడు. ఈ పేలుడు పదార్థాలద్వారా తాను గడించిన భాగ్యమునుంచే నోబెల్ శాంతిబహుమతులొసంగబడుచున్నాయి. ఫిజిక్సు, కెమిస్ట్రీ, ఫిజియాలజీ, మెడిసిన్, లిటరేచర్ లకు సంబంధించి ఇంతకుపూర్వమే నోబెల్ బహుమతులొసంగబడినాయి. నోబెల్ శాంతి బహుమతులుపొందినవారిలో వుడ్రోవిల్సన్, ఫ్రిడాట్ నాన్సన్, ఆస్టిన్ చాంబర్లేన్, బ్రయాండ్ స్ట్రీసిమన్, ఫ్రాంక్. బి. కెల్లాగ్ అను ప్రసిద్ధ వ్యక్తులున్నారు. ఈ నోబెల్ బహుమతులు పొందినవారిలో యిద్దరుప్రముఖ భారతీయులున్నారు. 1913 లో రవీంద్రనాథటాగూర్ లిటరేచర్ కై నోబెల్ బహుమతిపొందారు. 1930 లో డాక్టర్ సి. వి. రామన్ ఫిజిక్సుకై నోబెల్ బహుమతిపొందారు.

★

పర్యాలోకనం

కాశ్మీర్ లో భూసంస్కరణలు

ఈ సంవత్సరము ఫిబ్రవరిమాసంలో జమ్మూ, కాశ్మీర్ లో ఆర్థికసమస్యల విచారణకై ప్రధాన న్యాయమూర్తి జానకీనాథవజీర్ అధ్యక్షతన నల్గురు ప్రభుత్వోద్యోగులతో నియమింపబడిన సంఘం విచారణ పూర్తిగావించి ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. జమ్మూ-కాశ్మీర్ ఆర్థిక పునర్నిర్మాణాన్ని గూర్చి అతిప్రధానమైన సిఫార్సులను అందజేసింది. ఆ సిఫార్సుల ప్రభావం - ముఖ్యంగా భూసంస్కరణల గూర్చి ఇండియాలోని యితరరాష్ట్రాలపై పడకతప్పదు. వివిధ రాష్ట్రాలలో వ్యవసాయ సంస్కరణలకై నిరంతరం సాగుతున్న ఆందోళనోద్యమం వజీర్ కమిటీ సిఫార్సులను ఆకర్షించితీరుతుంది.

ఆర్థికదృష్ట్యా కాశ్మీరు వెనుకబడిన ప్రాంతంలోనైతే ఒక భూస్వామికి 28 ఎకరాలవరకు జమ్మూ ప్రాంతంలో 34 ఎకరాలవరకు గరిష్ట భూపరిమాణం వుండాలని, అంతకుమించి ఎవ్వరూ భూమిని కలిగివుండరాదని, కుటుంబ విభజనలో 65 కానల్సు (సుమారు 10 ఎకరాల భూము)ని తగ్గించి భూమిని విభజించరాదని, రెండుకాలాలు వరుసగా భూమిని సాగుచేయని భూస్వాములను భూమినుండి తొలగించివేసి, సదరు భూమిని భూవసతిలేని వారికి పంచిపెట్టాలని, న్యాయమైన పన్నులవిధానం, మక్తా చెల్లించనంతమాత్రాన కౌలుదార్లు భూమినుండి తొలగించబడకూడదని, వ్యవసాయదారులకు అత్యవసరంగా ఋణ వసతి చేకూర్చవలెనని గాను. సిఫార్సులుగావిన్నా చిన్నరైతులు, వ్యవసాయకూలీల కనుకూలంగా న్యాయమైనభూమి పంపకవిధానమును వజీర్ కమిటీ ప్రధానంగా సిఫార్సుచేసింది.

ఇటీవల ఇండియాప్రభుత్వం ప్రకటించిన వృత్తులరీత్యా జనాభావివరాలను పరిశీలించినప్పుడు గ్రామీణనిరుద్యోగం స్పష్టంగా ద్యోతకమైంది. వ్యవసాయరంగంలో 7 కోట్లమందికి మాత్రమే వృత్తిసౌకర్యాలున్నాయని, దాదాపు 14 కోట్ల 70 లక్షలమంది నిరుద్యోగులున్నారని తెలిసింది. భారత సాంఘిక ఆర్థిక జీవనంలో ఇది అత్యంత ప్రమాదకరమైన విషయం. దీనిని కొంతవరకైనా పరిష్కరించాలంటే వజీర్ కమిటీ సిఫార్సుల దృష్టాంతంగా ఇండియాలో వివిధరాష్ట్రాలలో వెనువెంటనే భూసంస్కరణలు గావించబడాలి. లేనిచో పరిస్థితి ఏవిధంగా విషమించేది చెప్ప సాహసించలేము.

★


'పిచ్చుకపై బ్రహ్మాస్త్రం'-లక్నో విద్యార్థులచర్య

లక్నో అల్లరులు

ఈవారం లక్నో యూనివర్సిటీకి సంబంధించిన విద్యార్థుల సమ్మె, అసభ్యత ప్రదర్శనలు జరపడం, శాంతిభద్రతలకు భంగం కలగడం, అందుమీదట పోలీసులు కాల్పులు సాగించడం, కాల్పులలో కొందరికి గాయాలు తగలడం, ఇద్దరు మరణించడం, నిరవధికంగా యూనివర్సిటీ మూసివేయబడడం, 60 గంటలు లక్నోలో కర్ఫ్యూ విధించబడటం, మూడువందలకు పైబడి అరెస్టులు జరగడం, అలహాబాద్, కాన్పూర్, గోరఖ్ పూర్, హైదరాబాద్, ఢిల్లీ, ఆగ్రా, అమ్రోహా వగైరా ప్రధాననగరాలలో పోలీసు కాల్పులకు నిరసనగా విద్యార్థుల అసభ్యతప్రదర్శనలు జరపడం, పైనగరాలలో కాలేజీలు మూసివేయబడడం, వుత్తరప్రదేశ్ లోని పట్టణాలన్నింటిలో హర్తాల్ జరగడం సంభవించింది. ఇంతటి ఆలోచనీయమైన పరిస్థితికి కారణం విద్యార్థి యూనియన్ల స్థాపన విషయంలో ప్రభుత్వ పద్ధతిగింది తమకిష్టమైన వారితో యూనియన్లను స్థాపించుట కనుగుణ్యంగా లక్నో యూనివర్సిటీ నిబంధనలను మార్చుకోవడం. దానిని రద్దుచేయవలెనని గాను లక్నో విద్యార్థులు 2 మాసాలుగా ఆందోళన సాగించుచుండగా, యువపుర విద్యార్థులు నిరాహారదీక్షను ప్రారంభించడం, దానిపై యూనివర్సిటీ అధికారులు విద్యార్థులపై క్రమశిక్షణచర్యలు తీసుకోదలచుటంతో ఈ అల్లరులు ప్రారంభమయ్యాయి.

మద్రాసు, ఆంధ్ర, బొంబాయి వగైరా యూనివర్సిటీలలో కాలేజీవిద్యార్థులు యూనియన్ సభ్యులుగావుండి, ఎన్నికలు జరుపుకొని కొన్ని నిర్దిష్టమైన అధికారాలతో యూనియన్ కార్యకలాపాలు ప్రజాస్వామ్యపద్ధతుల్లో జరుపుకోడం చాలాకాలంగా అమలులోవుంది. యిదేపద్ధతి లక్నో యూనివర్సిటీ అనుసరించాలనే లక్నో విద్యార్థుల కోరిక. ఈ స్వల్ప మార్పుకోసం ఇంత అల్లకల్లోలం జరగడం శోచనీయం. సంప్రదింపులద్వారా సులభంగా శాంతియుతంగా పరిష్కరించుకోవలసియుండెడి.

● కొరవ 13 వ పేజీలో



నరములకు బలం
నిచ్చు సుప్రసిద్ధ
"జీవామృతం"
శరీరమునకుపుష్టిని
కలుగజేసి మహా
వంతుని చేయును

ప్రభుత్వ ప్రచారసాధనాలే రష్యా పత్రికలు!

వాస్తవిక వార్తలకు నోచుకోనని అభాగ్యప్రజలు!

అది ఒక పెద్ద దినపత్రిక కావచ్చును లేక ఒక చిన్న వారపత్రిక కావచ్చును, ప్రపంచంలో జరుగుతున్న విషయాలను గురించి తన పాఠకులకు ప్రధానసత్యాలను వివరించడమే పత్రికల ప్రధానబాధ్యత.

మొత్తంపై ప్రపంచ రాజకీయ, జాతీయ విషయాల్లోను, స్థానిక విషయాల్లోను జరుగుతున్న సంఘటనలను గురించి తమ పాఠకులకు సత్యాన్ని వివరించడమే వార్తాపత్రికల ప్రధాన కర్తవ్యము.

అలాంటి సత్యాలను తెలుసుకోడం ద్వారానే పౌరులు వారి యిష్టానుసారంగా సంస్థలను నిర్మాణంచేసికొని, తమజీవితాలను తీర్చిదిద్దుకున్న కష్టము భావిష్యత్తును, జాతీయనిర్ణయాలలో తమ స్వంత అభిప్రాయాలను వ్యక్తం చేయగలుగుతారు.

స్వేచ్ఛాయుతపత్రికా నిర్మాణంలో మరొక ప్రధానవిషయం వివిధ వార్తాపత్రికలు వెలిబుచ్చే అభిప్రాయముల భేదాలే. ఉదాహరణకు మద్రాసులోని పత్రికలనే తీసికొందాము. రెండు తెలుగు దినపత్రికలు, మూడు ఆంగ్ల దినపత్రికలు, మరికొన్ని తమిళ దినపత్రికలు పాఠకుడు చదువుతున్నాడు. ఏపత్రిక కాపత్రిక ఒకసంఘటనపై వివిధ అభిప్రాయములను వెలిబుచ్చుతుంటాయి. కాని కమ్యూనిస్టు తమిళ దినపత్రిక 'జనశక్తి' గాని, కమ్యూనిస్టు తెలుగు దినపత్రిక 'విశాలాంధ్ర' గాని వెలిబుచ్చే అభిప్రాయములకు పరస్పర విరుద్ధంగా వుంటాయి. ఏవిషయంపైనైనా యీపత్రికలు విభేదిస్తూవుంటాయి. పాఠకుడు పీటిన్నిటినీ చదివి వాస్తవమేమో ఊహించుకొను అవకాశం వుంటుంది.

ఈ పరిస్థితిని ఇనుపతెర వెనుకనున్న పత్రికా ప్రపంచంలో పోల్చి చూడవలెను. వివిధ కమ్యూనిస్టుదేశాలలో 10,000 వార్తాపత్రికలు ప్రచురించుతాయి; వాటియొక్క మొత్తం సర్క్యులేషన్ దాదాపు పదికోట్ల కాపీలు. ఈ పత్రికల ప్రచురణపై ప్రతిసంవత్సరం కోట్లాదికోట్ల ద్రవ్యము రష్యా, తూర్పుయూరపు, చైనాల కమ్యూనిస్టుపాలకులు ఖర్చుచేస్తున్నారు.

ప్రధానముగా కమ్యూనిస్టుల వుద్దేశ్యం - వార్తాపత్రిక అనేది తన పాఠకుల ప్రవర్తనలను వశపరచుకొనే సాధనం. అనేకవిధమైన మరియు మందు. ఇనుపతెర దేశాలు కమ్యూనిస్టు వార్తాపత్రికలను చదివితే అవి మనుష్యులను బజ్జగించేవిగాను, ప్రశ్నలను నిరుత్సాహపరచేవిగాను, అభిప్రాయ భేదములను నిరోధించే విధంగా వుంటాయి. ఒకప్పుడు స్టాలిన్ వడివినట్లు, వార్తాపత్రికలను "సామూహిక ప్రచారకులు" గా మార్చితే కమ్యూనిస్టులు భావిస్తారు. ప్రచారంకొరకే వారు పత్రికలను వుపయోగించుకుంటారు.

వార్తాపత్రికలన్నీ ఒకటే

ప్రతి వ్యాసము కమ్యూనిస్టు వుద్దేశ్య దృష్టితో నే వ్రాయబడుతుంది. విశాల ప్రపంచంలో

> # ఇనుప తెర
> # వెనుక పత్రికల
> # పరిస్థితి

జరుగుతున్న నిజమైన సంఘటనలను గూర్చి పత్రికలలో ప్రచురించాలంటే, కమ్యూనిస్టు సిద్ధాంతములకు అనుకూలమైన సంఘటనలు - ఈ సిద్ధాంతములను "బూర్జువాల (పెట్టుబడిదారీ) దుస్థితి" అని కమ్యూనిస్టులు పిలుస్తారు. కమ్యూనిస్టు పత్రికలలోని విషయాలు ఈ విధమైన "క్షీణదశ"ను బహుశ్రద్ధగా విశదీకరిస్తాయి.

కమ్యూనిస్టు పత్రికల మరొక ప్రధాన లక్షణం ఏకత్వమే. వుద్దేశ్యము, అభిప్రాయములను తెలిసికొనేందుకు ఒక కమ్యూనిస్టు పత్రికను చదివితే చాలు అంటే అన్ని పత్రికలను చదివినట్లే. సోవియట్ రష్యా పోలీసు అధికారిక పత్రిక "ఇజ్వెస్తియా" ప్రావదా పత్రిక "సామ్రాజ్యవాదుల ఏజెంటు", "పెట్టుబడిదారుల గూఢచారి" అని నిందించినప్పటి పరిస్థితి

తిరిగి సింహావలోకనం చేస్తాం. అకస్మాత్తుగా ఒకనాడు, ఆనింద వాస్తవమని నమ్మినట్లుగా, కొద్దికాలం క్రితం తాను ప్రచురించిన కేసులు కమ్యూనిస్టు వార్తాపత్రికలు ప్రకటించినవి. బెరియా పైజేసిన నింద అసత్యమై వుండవచ్చు అని యీ పత్రికలలో ఏ ఒక్కటికూడా తన అభిప్రాయమును వ్యక్తంచేసి ప్రకటించలేదు.

బహుశా ఒకొక్కప్పుడు కలకలం బయలు దేరుతుంటుంది. కాని ఎవ్వరుకూడా యీ కలకలాన్ని బయటపెట్టి సాహసించని విధంగా కమ్యూనిస్టుల అభేద్యమైన కంట్రోలుంటుంది.

డాక్టర్ల నిర్దోషులు

మరొకఉదాహరణ తీసుకుందాం. గత జనవరిలో కమ్యూనిస్టు పత్రికలు అమెరికా రహస్య ఏజెంట్లుగా నుండిన కొందరు డాక్టర్లు సోవియట్ యూనియన్ ప్రభుత్వోద్యోగులను హత్యగావించారని, హత్యచేయ ప్రయత్నించారని ప్రకటించినవి. తర్వాత కొన్ని వారాలవరకు కమ్యూనిస్టు పత్రికా ప్రపంచం యీ నేరారోపణగూర్చి కథలు కొలది పేజీలు ప్రత్యేకించి వ్రాసి వారిని దోషులుగా చిత్రించినవి.

తర్వాత గత ఏప్రిల్ లో యీపత్రికలే ఒక్కసారిగా తమ ధోరణిని, మాటలను మార్చివేశాయి. ఈడాక్టరులు నిర్దోషులని కనుగొనబడినారని, అసత్యసాక్ష్యమువలన గురియైనారని, అసలు దోషులు తప్పుడుసాక్ష్యాన్ని సృష్టించిన రహస్య పోలీసువారని అపత్రికలే జంకుగొంకూలేక ప్రకటించాయి.

తర్వాత చాలాకాలంవరకు కమ్యూనిస్టు పత్రికలన్నీ ఏకాభిప్రాయంతోనే ఇదివరకు నిందించబడిన వైద్యులకు వ్యతిరేకంగా అబద్ధపు సాక్ష్యమును సృష్టించిన లంచగొండి దుష్టుల గూర్చి తిట్లవర్షం కురిపించాయి. మొదట నిందారోపణను మోపినంతనే పత్రికలు ఏల దానిని అంగీకరింపవలసి వచ్చిందో, వారు మొదట నిందలను ప్రకటింపబడ్డప్పుడు ఆనిందితులకు సహాయంగా ఒక్కమాటనైనా ఎందుకు చెప్పలేదని ఒక్క కమ్యూనిస్టుపత్రికకూడా ప్రశ్నించలేదు.

కమ్యూనిస్టు ప్రపంచంలోని యీ జేలాది వార్తాపత్రికల సంపాదకీయాలు మాస్కోనే వాని స్థానంలో మాస్కోనుండి వచ్చే ప్రావదా పత్రిక సంపాదకీయాన్నే యీపత్రికలు అక్షర సమయాల్లో ప్రచురిస్తాయి - స్వేచ్ఛను కలిలేని.

స్టాలిన్ భజన

అనేకసంవత్సరాలుగా, స్టాలిను బతికున్నయున్నప్పుడు సోవియట్ వార్తాపత్రికల సంపాదకులు స్టాలిను పేరును, చిత్రమును అచ్చు వేయాలని, సాధ్యమైనంతయెక్కువగా స్టాలిన్ వ్రాతలను దృష్టాంతములుగా చెప్పాలని ఆత్రతపడేవాళ్ళు. ఆకాలంలో సోవియట్ పత్రికల పాఠకులు వాళ్ళు పేజీల సాధారణ వార్తాపత్రికయొక్క ఒక్కసంచికలోనే స్టాలిన్ నామము పదిసార్లు ప్రస్తావించడం సర్వసాధారణమని తెలుసుకొనిరి. కొన్ని సమయాల్లో పత్రికలలో ఒకేఒక సంచికలోనే నూరు, నూటయాభైసార్లు ప్రస్తావించబడుతూ వుంటుంది.

మార్చి 5 వ తారీఖున స్టాలిన్ మరణించాడు. దానితర్వాత కొద్దిపుణ్యాలు వచ్చినవి. ఈ వివరంలో కమ్యూనిస్టుపత్రికలు

మార్చి చెందినవి. కమ్యూనిస్టు వార్తాపత్రికలలో స్టాలిన్ పేరు అసలు ప్రస్తావించకుండా వుండడం మాన్నారు, ఆపత్రికల కొన్ని సంచికలలో అసలు పేరు ఏ ఒకటి రెండుసార్లు మాత్రమే ప్రస్తా

కొరకు 9 పేజీలో

> # నూరుసంవత్స
> # రాలునిండిన
> # మన టెలిగ్రాఫ్
> # సౌకర్యం
>
> 1953 నవంబరు 1 తేదీకి ఇండియాలో టెలిగ్రాఫ్ సౌకర్యం ప్రారంభించి నూరు సంవత్సరాలు నిండుతాయి. మొట్టమొదట యీ సౌకర్యాన్ని కనిపెట్టింది డాక్టర్ విలియంబ్రూక్ షాగ్నెస్సి అనే వ్యక్తి. ప్రథమంలో కలకత్తానుండి డైమండు హార్బరు వరకు 1839 లో 21 మైళ్లు టెలిగ్రాఫ్ లైను నిర్మించబడింది. తర్వాత దేశవ్యాపితమైంది. నాటి స్తంభాలతో ప్రారంభమైన యీ సౌకర్యం యీనాడు అధునాతన 'హామిల్టన్' స్తంభాలతో అలరారుతున్నది. మన టెలిగ్రాఫ్ చరిత్రకు సంబంధించిన కొన్ని ముఖ్యవివరాలను సంక్షిప్తంగా క్రింద పుదహరిస్తున్నాము
>
> ❊ ఇండియాలో ఇనుము, రాగి, కంచు టెలిగ్రాఫ్ తీగలు 4,00,000 మైళ్ల పర్యంతం వున్నవి
>
> ❊ ఇండియాలోని టెలిగ్రాఫ్ శాఖ ప్రపంచంలోని పెద్ద టెలిగ్రాఫ్ శాఖలలో ఒకటి. ప్రభుత్వపరంగా నడిచే టెలిగ్రాఫ్ శాఖలలో ప్రపంచంలోకి యిండియాదిపురాతనమైంది.
>
> ❊ తంతితపాలాశాఖ, ఇండియా ప్రభుత్వ ఆధ్వర్యాన వుండు ప్రజోపయోగశాఖలలో రెండవది. ఇందులో 2,31,000 మంది వుద్యోగులు పనిచేస్తున్నారు. కేవలం 1,000 మంది గజెటెడ్ ఆఫీసర్లు.
>
> ❊ టెలిగ్రామ్స్ ట్రాఫిక్ లో ప్రతి సంవత్సరము ఇండియా ఆరవ స్థానమాక్రమించుచున్నది. 2,90,00,000 టెలిగ్రాములను పంపుతూంటారు. ప్రపంచంలో టెలిగ్రాముల వుపయోగములో అమెరికా, జపాన్, ఇంగ్లండు, ఆస్ట్రేలియా, ఇటలీ దేశాలుతరువాత స్థానం.
>
> ❊ ప్రపంచంలోకి యెత్తయిన ప్రదేశంలో టెలిగ్రాఫ్ ఆఫీసువుండేది ఇండియాలోనే. సముద్రమట్టానికి 13,500 అడుగుల యెత్తున వున్న ఫారీజాంగ్ లో 1887 లో టెలిగ్రాఫ్ ఆఫీసు నెలకొల్పబడింది. ప్రపంచంలోకి ఎత్తయిన ప్రదేశంలో టెలిగ్రాఫ్ లైను వుండేదికూడా ఇండియాలోనే. యిది సముద్రమట్టానికి 17,500 అడుగుల ఎత్తువున్న సిక్కింలోని ఖంబజాంగ్ లో వుంది.
>
> ❊ టెలిగ్రాఫ్ మనియార్డరు, విదేశాలతో అంటే యిరువది సంవత్సరాల ముందు మన దేశంలో ప్రవేశపెట్టబడింది. భారతదేశంలో టెలిగ్రాఫ్ మనియార్డర్ ప్రవేశపెట్టబడింది 1884 లో.

తిన్న అన్నం ఒంటబట్టి
నప్పుడే ఆరోగ్యం — ఆనందం!
తిన్నదంతా జీర్ణం కావాలంటే
మంచి తాంబూలం అవసరం.
మంచి తాంబూలం కావాలంటే
సాకరియాచుక్కపాడినే వాడవలె

* * *

SPECIAL QUALITY
Use Always
SAKARIA
BETEL-NUT POWDER
TRADE Sakaria MARK
Regd. No. 3437
THE SAKARIA PERFUMERY
NELLORE (M&S.M.RY)

SAKARIA
CHUNNAM
Manufactured by
THE SAKARIA PERFUMERY
NELLORE

సాకరియా పెర్ఫ్యూమరి డిపో - నెల్లూరు

మహాత్రిఫలాది తైలము

* * * *

రక్తపోటు — నిద్రాభంగం — శిరోభ్రమ — మనోదౌర్బల్యములకు

డాక్టర్ సి. రామయ్యంగారు,

కిల్పాక్రమము — నెల్లూరు.

నెల్లూరుజిల్లాలో అతివృష్టి

పెన్న, బొగ్గేరుగట్లు రిపేరు చేయించకుంటే ప్రమాదం!

అక్టోబరు 15 నుండి 22 వరకు కురిసిన అధిక వర్షాలవలన ఆత్మకూరు తాలూకాలో చాలా గ్రామాలకు నష్టం వాటిల్లింది. బొవ్వులగుంట పల్లె, చాపరాళ్లపల్లె, గుడిగుంట, గోవిందం పల్లె, తెలుగురాయపురం, బిర్లపాడు, నాగుల వెల్లటూరు, పాతపాడు, తిమ్మాయపాలెం మొద లైన గ్రామాల చెరువులు తెగిపోయ్యాయి. ముస్నేరుపాంగి, అనంతసాగరంచెరువుగర్భంలో నున్న—ముస్నేటిగట్టు గ్రామాలు. ఏగువపల్లె, గుడిగుంట, చిలకలమర్రి, గోవిందంపల్లె మొద లైన గ్రామాలలో గజ్జ మండెలుకొట్టుకు పోయ్యాయి రాయకూరపైర్లు చెడిపోయ్యాయి.

అంతేగాకుండా — పెన్నానది వరదలవల్ల వేరరాయపల్లెకు పైభాగంలో వుత్తరపుగట్టు పూర్తిగా కోసివేయబడి పెన్నప్రవాహం ఒక పాయగా మూడుమైల దొంకరమల మాగాణికే వచ్చే స్థితి ఏర్పడింది. బొగ్గేరు వుత్తరపుగట్టు వాశిలి చెరువుదగ్గర కోతబడి చెరువుకే ప్రమా దము వచ్చేసింది. ఆత్మకూరుదగ్గర పాడ్లుకట్ట సంపూర్ణంగా శిథిలమైంది. నర్సాపురపాడు, కోటపాడుదగ్గర బొగ్గేటిగట్లు తెగి పొలాలకు, గ్రామాలకు నష్టం కలిగించే స్థితి యేర్పడింది. వరిప్రవాహంవల్ల గట్లు కోతపడి నష్టం కలిగిం చనున్నాయని సంవత్సరాల పర్యంతం ప్రభుత్వ మునకు మొరపెట్టుకొన్నా ఫలితం మాశ్యమ యింది. ఇప్పుడు మరింత ప్రమాదంవాటిల్లింది.

పైన వుదహరించిన చెరువుల రిపేర్లు తక్షణం చేయించిన ఎడల రానున్న వర్షాలకు తిరిగి చెరు వులనిండి ఏదోఒక పైరు వేసుకొనడం జరుగ గలదు. అల్లాగే దెబ్బతిన్న ప్రాంతములలో పెన్నా—బొగ్గేరు గట్లు తక్షణం రిపేరు చేయిం చని యెడల, తిరిగి ప్రవాహం వస్తే అనుకోని మోసం కలిగి—సారవంతమయిన వేలకొలది ఎక రాల భూములు, గ్రామాలు తీరని నష్టానికి గురిఅయి, అటు ప్రభుత్వానికి, ఇటు ప్రజలకు గొప్ప నష్టం సంభవించుతుంది. అందువల్ల యీ ప్రమాదమును ప్రభుత్వం తక్షణం గుర్తించి—రిపేర్లు చేయించను పూనుకొనవలసినదిగా కోరు చున్నాను. —జె. సి. కొండయ్య.

* * *

కూలీలకు పనులులేవని రాఘవయ్యగారి రాయబారం

నెల్లూరుతాలూకాలో వ్యవసాయకూలీలు పనులులేక నిరుద్యోగంతో చచ్చిపోతున్నారని, వారికి పనులు కల్పించవలసిందని భారత సేవక సమాజం జిల్లా కార్యదర్శి శ్రీ పొన్నలకంటి రాఘవయ్యగారు జిల్లా కలెక్టరుకు నివేదించారు. దీనికంతా కారణం రైతులేనని, మామూలుగా యిస్తూండిన పెట్టుబడులు కూడా మానివేశారని రాఘవయ్యగారు ఆ నివే దికలో తెలియజేశారు. ముఖ్యంగా విడవలూరు, కోడూరు, పాపిరెడ్డిపాలెం, కోడూరుపాడు, చెవువల్లిపాలెం, మాదర్లవారిపాలెం వగైరా అనేక గ్రామహరిజనులు యీదుస్థితిలో వున్నా రని, నవంబరు డిసెంబరు మాసాలలో అధిక ధరలవస్తాయని రైతులు ధాన్యాన్ని గింజ పైకి పెట్టకుండా నిల్వచేశారని, యిది మరీ అసంతృప్తికి కారణమని, దాదాపు 500 మంది కూలీలు పనిచూపెట్టకుంటే దూరప్రదేశాలకు పోవుటకుకూడా సిద్ధపడుతున్నారని, అందు వల్ల ఏటిగట్లు మరమ్మతు డిపార్టుమెంటు శాఖ్య

రాన్ని జరపమని రాఘవయ్యగారు విజ్ఞప్తి చేశారు. తెగిపోయిన చెరువుల మరమ్మత్తు కూడా వెంటనే సాగించాలని రాఘవయ్య గారు కోరారు.

* * *

జిల్లాలో అతివృష్టివల్ల కలిగిన ఫలితాలను గతవారం కొన్ని ప్రకటించాము. ఈవారం మరికొన్ని తాలూకాల పరిస్థితులు దిగువ యిస్తు న్నాము.

* * *

మోపాడు రిజర్వాయరు

ఏటికి వెల్లువచ్చినా ఊక్కూడు గటుకనీకే అన్నట్లు, జిల్లాయంతా మిక్కుటముగా వర్షము కురిసి చెరువులు తెగినా, మోపాడు రిజర్వాయరు మాత్రం నిండదు. కాని మొత్తంమీద గత 16 రేళ్ల అగాయతుకు కురిసిన వర్షంవల్ల భారీగా వుండిన మోపాడు రిజర్వాయరుకు ఒకేసారి 26 అడుగుల నీరు రావడం చాల గొప్పవిషయమని చెప్పవచ్చును. ఈప్రాంతంలో సుమారు 20 సంవత్సరాల వర్షం కురిసియుండవచ్చు ఇప్పటికి కురి సిన వర్షంవల్ల ఎవరికి పెద్దమైన నష్టం లేదు గాని, యింకా ఎక్కువ వర్షంకురిస్తేమాత్రం కొన్ని, రాగిపైర్లు సరిగా అదునులో పడ కాలవు.

గడచిన 10 సంవత్సరాలలో చిత్తకార్తెలో యింతవర్షం ఎప్పుడూలేదు. పసువులమేత సమృ ద్ధిగావున్నది. చిన్నచెరువులన్నీ నిండాయి. యిప్పటికి మెట్టగొడుగులపైరు ఎచ్చటా వేయ లేదు. అందరూ వేసవి పెట్టలేకున్నారు. ఇక 3 అడుగులనీరు వచ్చిన రిజర్వాయరు అలుగు పారుతుంది. ఈకారణ ధర్తీఅయివుండినచో వచ్చేసంవత్సరమువరకూడా నీరు నిల్వయుండె డిది. సింగరాయకొండ - కనిగిరి; పామూరు - కనిగిరి బస్సులు 10 రోజులు పూర్తిగా నిలిచి పోయినవి. తిరుగా సక్రమంగా నడుస్తున్నవి. ఇటీవల వేయబడిన మట్టిరోడ్లులు పూర్తిగా పోయినట్లే!

కొడిగుంపల —తూమాటి కృష్ణమూర్తి

* * *

● 6 వరుస 10 చూడండి

ఆంధ్రమంత్రులకు మా సలహాలు

మద్యనిషేధం విజయవంతం కావాలంటే....

అధికారులు దీన్ని చక్కగా అములుజరప డంలేదు. మామండల అనుభవాన్నిబట్టి తీసి కల్లు అనేమాట వుత్తఅబద్ధం. ఇది అందరికీ తెలి సిన బహిరంగరహస్యం. ప్రత్యక్షంగా - బహి రంగంగా కల్లుగీసి అమ్ముతున్నారు. త్రాగుతు న్నారు.

సారాకాపుడు జాస్తిఐంది. ఇంటింటబట్టీలు వెలుస్తున్నవి.

మందులరూపేణా ఎన్నో టించర్లు - స్పిరిట్లు బహిరంగంగా విక్రయింపబడుతున్నాయి. మందులషాపుల వున్నతికి అదే ప్రాధాన్యం.

కాని పోలీసు యెక్కువ శ్రద్ధచూపుతో వడంలేదు. పల్లెలో వారికి తెలిసే జరుగుతున్న దంటే నమ్మండి. మద్యనిషేధానికి పోలీసు ప్రత్యేకశాఖ వున్నంతవరకు కొంత అదుపు, భయం వుండినవి. వారు ఎక్కువశ్రద్ధతో అతి కనిగా చేస్తుండినారు. ప్రత్యేకశాఖ తీసివేసిన తర్వాత విచ్చలవిడి అయిపోయింది. కావున మద్యనిషేధానికి ప్రత్యేక పోలీసుశాఖను వేసి శ్రద్ధగా పనిచేస్తే త్రాగుడు అవినీతిని తగ్గించ వచ్చు.

* * *

న్యాయ - కార్యనిర్వాహక శాఖల విభజన

ఈఆందోళన జాతీయకాంగ్రెస్ ప్రారం భించినదిమొదలు న్యాయవాదులు క్రిమినల్ కేసుల్లో కాంగ్రెస్ మహాసభలకు వినోదార్థం వెళ్లి అవరణలోని సాధకబాధకాలు తెలియ కుండా తీర్మానాలరూపేణా సాగిస్తుండినదే. అంతేగాని ప్రజలెవ్వరూ దీని మంచిచెడ్డలు తెలిసి ఆందోళన సాగించినవారు కారు.

ఇందువల్ల విద్యావంతులై, రెండువందల సంవత్సరాలనుండి ప్రజాస్వామ్యాన్ననుభవిస్తూం డిన దేశాలకైనా లాభకరంగా వుంటుం దేమోగాని నేటిపరిస్థితుల్లో భారతదేశానికి కేవలం అవర్ధదాయకమేగాని, వుపయోగకరం యేమాత్రమూలేదు.

నేరాల తోసివేత జాస్తైంది. పోలీసంటే భయంపోయింది. దొంగతనాలు యెక్కువైనవి. యీపద్ధతి కొంతకాలం జరిగితే ప్రజలలో క్రమ శిక్షణ పొత్తుగాతగ్గి అల్లకల్లోలం జాస్తిఅవు తుంది. అసలు పోలీసులు కేసులుపట్టడమే తగ్గి పోతున్నది కోర్టులలో నిలవవు అనేకార ణంతో. అదీగాక అసిస్టాంటు పబ్లిక్ ప్రాసి క్యూటర్లు రావడంతో పోలీసులకుగాని, ఎ.పి.పి. లకుగాని బాధ్యత పూర్తిగా తగ్గిపోయింది. యిదివరకు ప్రాసిక్యూటింగ్ యిన్స్పెక్టర్లు కేసులు నడుపుతుండినప్పటికంటే సామర్థ్యం కూడ తగ్గిపోయింది. ప్రభుత్వానికి ఖర్చులు మాత్రం విపరీతంగా పెరిగిపోయినవి.

ఇందునుగూర్చి రహస్యవిచారణ జరపడం అవసరంగాని, హైకోర్టులను సలహాలడగడం లాభంలేదు. కావున మంచిచెడ్డలు సమగ్రంగా తెలుసుకొనేవరకు యితరజిల్లాలకు దీన్ని విస్త రింపచేయకుండడం ముఖ్యమని మంత్రులు గమ నించుదురుగాక. ——

ముఖ్యవార్తలు

స్టేట్ కౌన్సిల్ ఎన్నికలు

సంజీవరెడ్డిగారి రాజీనామావల్ల ఏర్పడిన ఒక్కస్థానానికి, రాష్ట్రం ఏర్పడిన మూలంగా అదనంగా వస్తున్న మూడుస్థానాలకు నవంబ రులో ఎన్నికలు జరుగబోతున్నవి. సంజీవరెడ్డి గారి స్థానానికి నామినేషన్లు నవంబరు 10, వుపసంహారణ 14, ఎన్నిక 26 తేది. మూడు స్థానాలకు నామినేషన్లు నవంబరు 9, వుపసం హారణ 13, పోలింగ్ 25 తేది.

• • •

జిల్లాబోర్డులు

జిల్లాబోర్డులకు 1954 మార్చిలోగా ఎన్ని కలు జరుగగలవని వుపముఖ్యమంత్రి సంజీవరెడ్డి గారు వాగ్దానము చేసినట్లు కమ్యూనిస్టు నాయ కుడు పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు ఒక ప్రక టన చేశారు. తెలుగు దేశంలోని 11 తెలుగు జిల్లాలలో, విశాఖ, శ్రీకాకుళం తప్ప తక్కిన తొమ్మిది స్పెషలాఫీసర్ల చేతులలో వున్నవి.

• • •

అశోకమెహతాకు శిక్ష

బర్ధమాను జిల్లాగ్రామంలో పాల్గొన్న సోషలిస్టు నాయకుడు శ్రీ అశోక మెహతాకు, 16 మాసాల జైలుశిక్ష విధించబడింది. ఇందులో ఆరుమాసాలు గడచిపోయాయి. యింక పది కొండుమాసాలు అనుభవించవలసివుంది.

• • •

కన్నడుల పేరాస!

తెలుగు ప్రాంతమైన బళ్లారినికూడా దిగ మ్రింగిన కన్నడులు, ఆంధ్రరాష్ట్రంలో చేర్చ బడిన ఆలూరు, రాయదుర్గం, మడకసిర తాలూ కాలుకూడ కన్నడ తాలూకాలని, వాటిని కర్నాటక రాష్ట్రంలో చేర్చవలసిందిగా కర్నా టక రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఒక తీర్మానం గావించింది. కర్నాటకుల యీపేరాసకు కేంద్రప్రభుత్వ మెత్తదనమే కారణమేమో!

• • •

హైదరాబాద్ ఇంజనీర్ మృతి

హైదరాబాద్ రాష్ట్ర యిరిగేషన్ చీఫ్ యింజనీరు శ్రీ పి. పాపయ్యగారు 1 తేది బొమ్మాయి నుండి ఢిల్లీకివస్తూ, విమానంలోనే హృద యస్పందనమాగిపోయి మరణించారు. తుంగ భద్రప్రాజెక్టు వగైరాలలో వీరు చాలశ్రద్ధగా పనిచేసిరి. ఇటీవల గుండె ఆగి ఆకస్మికంగా మరణించడం అధికమైంది. దీనికి కారణమేమో పరిశీలించడం అవసరం.

• • •

● 6 వరుస 10-వ పేజీలో.

సిమెంటు రేకులు

మా వద్ద ఎల్లప్పుడు దొరకును

మారడుగు పెంచలయ్యశెట్టి & బ్రదర్సు

సంతపేట — నెల్లూరు

ప్రశస్తమైన ఆయుర్వేదౌషధములకు

చింతలూరువారి

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము

ట్రంకురోడ్డు — నెల్లూరు.

చందాదారులకు మనవి

ఏప్రిలు నెలనుండి వి. పి. పోస్టు ఖర్చులు రు 0-5-9 నుండి రు 0-7-3 లకు పెంచబడింది. అందువలన రు 6-8-0 చందాకు వి. పి. పంపకలసినప్పుడు వి. పి. చార్జీలు రు 0-8-0 లు కలపవలసివస్తున్నది. యింత చిన్న మొత్తానికి రు 0-8-0 లు వి.పి. చార్జీలు కలపడం ఎక్కువగావుంటుంది. కావున చందాదారులు చందా అయిపోయినదని తెలుపు కార్డు చేరగానే చందాను తామే పంపించిన తెలుపు ఖర్చుతగ్గును. మాకున్నూ వి. పి. లు పంపుశ్రమ తగ్గును. దీన్ని గమనించ ప్రార్ధన.

—మేనేజరు - జమీన్ రైతు

జమీన్ రైతు

6—11—1953 :: శుక్రవారం
శ్రీ విజయ ఆశ్వీజ అమావాశ్య

చేనేత సత్యాగ్రహం

ఆంధ్రరాష్ట్ర అవతరణానంతరం ప్రప్రధమంగా విజయవాడలో జరిగిన ఆంధ్రరాష్ట్ర చేనేత కాంగ్రెసు సర్వసభ్య సమావేశం చేనేత పనివారల కనీసకోర్కెల సాధనకు సత్యాగ్రహము – ఆకలియాత్రలు నిర్వహించాలని తీర్మానించడం జరిగింది.

గత మూడేండ్లుగా చేనేతపరిశ్రమ అనేక అవరోధాల నెదుర్కొన్నది. కొన్నిరోజులు మగ్గాలకు నూలు దొరకలేదు. నూలు పుష్కలంగా దొరకడం మొదలైనసరికి వస్త్రాలకు గిరాకీతగ్గి ఉత్పత్తియైన సరుకులు విడుదల కాక విల్వలేర్పడి వ్యాపారమాంద్యంవల్ల నిరుద్యోగం ప్రబలి చేనేత పారిశ్రామికులు వస్తుల నెదుర్కోవలసి వచ్చింది. రాజగోపాలాచారి చేనేతవస్త్రాలకు మార్కెట్ సృష్టించడమే యీసమస్యకు పరిష్కారమని గ్రహించి చీరలు - ధోవతుల ఉత్పత్తి రంగాన్ని చేనేతపరిశ్రమకు కేటాయించాలని కోరారు. చేనేతకాంగ్రెసుగూడ యీకోర్కెను బలపరచింది. కాని భారతప్రభుత్వం మిల్లుగుడ్డలమీద సెస్సువిధించి సబ్సిడీల ద్వారా చేనేతపరిశ్రమకు సహాయపడ నిశ్చయించింది. చేనేతపరిశ్రమతోసహా మొత్తం టెక్స్టయిల్ పరిశ్రమను విచారించి నివేదించుటకు ఒక సంఘాన్ని నియమించారు. విచారణ తంతువల్ల కొంత ఆలస్యంజరిగినా పై రెండురకాల వస్త్రాలఉత్పత్తి పూర్తిగా యీ పరిశ్రమకు కేటాయించక తప్పదని స్పష్టమవుతున్నది.

ఈ రెండురకాల గుడ్డలను చేనేత పరిశ్రమకే ప్రత్యేకించడంవల్ల పరిస్థితి కొంతవరకు బాగుపడినా ఇతర సమస్యలుండనే వున్నవి. అది దేశమంతటికీ సంబంధించిన ఆర్థిక సమస్య - ప్రజల కొనుగోలుశక్తి క్షీణించి, నిరుద్యోగం దేశాన్ని మొత్తంగా ఎదుర్కొని వుంది. కనుక దేశంమొత్తంమీద నిరుద్యోగ సమస్యను పరిష్కరించే విధానాలలోనే చేనేత పరిశ్రమకుకూడ పరిష్కారమార్గంవున్నది. కాలానుగుణ్యంగా చేనేతపరిశ్రమకూడా తన ఉత్పత్తిసాధనాలను, నియమాలను మార్చుకోవలసివుంది. ఒక నేతకార్మికుడు 2 కిలోవాట్ల విద్యుచ్ఛక్తిసహాయంతో 2 పవరుమగ్గాలను నిర్వహించగలడు. అప్పుడు తన ఆదాయాన్ని రు 30 ల నుండి రు 120 ల మేరకు పెంపొందించుకొనే అవకాశా లున్నాయంటున్నారు. టెక్నాలజీ సహాయాన్ని పొందుటకు చేనేత పారిశ్రామికులు ప్రయత్నించడం అవసరం.

ఎంతోకాలంగా వస్తువుంటూ, నేసినబట్ట విడుదలకాక, పనిదొరకక దుర్భర అవస్థలో నున్న చేనేతపారిశ్రామికులయెడ మా సానుభూతి యెల్లప్పుడూ వుండనేవుంది. చేనేత వారికి తాత్కాలిక పద్ధతిపైనైనా వెంటనే కొంత సహాయాన్ని అందజేయ వలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాము. చేనేతసమస్య పరిష్కారానికి ఆంధ్రప్రభుత్వం శ్రద్ధజూపుతున్నందుకు అభినందిస్తున్నాం. శాశ్వత పరిష్కారం కేంద్రప్రభుత్వం అంతిమ నిర్ణయాలపై ఆధారపడి యున్నప్పుడు సత్యాగ్రహానికి గడంగడంవల్ల శైశవావస్థలోనున్న ఆంధ్రప్రభుత్వాన్ని యిబ్బందిపెట్టడం తప్ప వేరుకాదు.

రేపల్లె చేనేత సత్యాగ్రహం అనుభవాలు పరిశీలించినప్పుడు కమ్యూనిస్టులు చేనేత వారి అసంతృప్తిని పెడమార్గాలపట్టించి సత్యాగ్రహాన్ని వారి రాజకీయస్వార్థాలకు వినియోగించుకో ప్రయత్నించడం జరిగింది. కాబట్టి ఆంధ్రరాష్ట్ర చేనేతకాంగ్రెసువారు తమ నిర్ణయాన్ని పునరాలోచించుకొని సత్యాగ్రహ ప్రతిపాదనను విరమించడం శ్రేయస్కరమని భావిస్తున్నాము.

నెల్లూరు ముచ్చట్లు

(7 వ పేజీ తరువాయి)

కోవూరు దీపప్రజ్వాల నోత్సవము

కోవూరు వీధులలో నెలకొల్పబడిన విద్యుద్దీపముల ప్రారంభోత్సవము 6-11-53 సాయంత్రం కలెక్టరు శ్రీ బసవరాజుగారిచే జరుపబడు చున్నది. ఈ సభకు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారు అధ్యక్ష్యం వహిస్తున్నారు.

◆ ◆ ◆

హిందీ ప్రచారకమండలి

నెల్లూరు హిందీ ప్రచారకమండలి వార్షిక సమావేశము దక్షిణాంధ్ర పంచాల కులగురు చంద్రభట్ట అప్పన్న శాస్త్రి గారి అధ్యక్షతక్రింద 1-11-53 తేది రంగనాయకులపేట మిడిల్ స్కూల్లో జరిగింది. జిల్లాసభకు మద్దుల వెంకట సుబ్బయ్యగారధ్యక్షులుగను, సుందర చంగయ్య ఉపాధ్యక్షులుగా, కె.ఎ. నరసింహం, బేటూరు బలరామిరెడ్డిగారలు సంయుక్త కార్యదర్శులుగను యెన్నుకోబడిరి.

◆ ◆ ◆

మునిసిపాలిటీవారికి

నెల్లూరు ఉస్మాన్‌సాహెబుపేటలో డ్రెయినేజి సౌకర్యం లేదని, అది కలిగించమని ఆర్. యస్. జి. రావుగారు కోరుచున్నారు.

◆ ◆ ◆

తిప్పరాజువారివీధిలో చేరిన ముంగమూరు వారివీధి, ముత్తరాజువారివీధి మధ్యనుండే రోడ్డు నీళ్లుపారి తంతరపైకివచ్చి బండ్లు మనుషులు నడవడానికి చాలా యిబ్బందిగా వుంటున్నది. అంతవరకయినా సిమెంటు రోడ్డు వేయడం అత్యవసరం. ఆవార్డు కౌన్సిలర్ దీన్ని స్వంతశ్రద్ధతో చూచి శ్రద్ధవహించు గాక!

◆ ◆ ◆

గవర్నరు

ఆంధ్ర ప్రభుత్వగవర్నరు శ్రీ త్రివేది గారు జనవరిలో నెల్లూరు వస్తారట. ఇందుకు సంబంధించిన కార్యక్రమం నిర్ణయించుటకు 8 తేది కలెక్టరాఫీసులో సమావేశం జరుగనున్నది.

◆ ◆ ◆

ఆయుర్వేద ఆసుపత్రి

టవున్ మునిసిపల్ ఆయుర్వేద ఆసుపత్రి వైద్యపెన్సును యెమురుగుండా చాలాకాలం తెరిచివుండినది. ఈమధ్య మూలస్థలకుమార్చి దాన్ని మరీ నిరుపయోగం చేసినారు. కౌన్సిలర్లు సమాజదృష్టి కాకుండా పార్టీదృష్టి అలవరచుకోవడం వల్లనే యిలాటి దుస్థితులు కల్పిస్తుంటారు. దాన్ని తీలుంచే ట్రంకురోడ్డుకుమార్చండి. మూలస్థలంలో పెట్టడానికంటే దానిని యెత్తివేయడమే మెరుగ్గా వుంటుంది కదా! అందరికీ అందుబాటులో వుండాలగాని యీ తికమక వ్యవహారమేమిటయ్యా?

◆ ◆ ◆

వాకాటి వీరారెడ్డిగారి సత్రం

ఈ దినం 6-11-53 తేది సాయంత్రం నెల్లూరు పురమందిరాన వాకాటి వీరారెడ్డి సత్రపు కమిటీమీటింగు జరుగుచుందని తెలుస్తున్నది.

వెంటనే వీరారెడ్డిగారు, లక్ష్మినర్సారెడ్డిగారు దాతలపద్దుకెళ్ళి చందాలు వసూలుచేసే కార్యక్రమాన్ని నిర్ణయించడం అవసరం. వాగ్దానంచేసిన దాతలుగూడ తమవాగ్దానాలను వెంటనే చెల్లించి త్వరగా యీ కార్యము పూర్తి యగుటకు పుణ్యం కట్టుకుందురు గాక. డబ్బు చాలినంతలేనందువ ఒక సంవత్సరంగా వృధాగా పని నిలబడియున్నది. తక్కిన మొత్తం వసూలు చేసి కార్యం ప్రారంభించడం ఆలస్యమనుకుంటే యిప్పుడుండే 12 వేలతోనైనా వున్న బిల్డింగును రిపేరు చేసి కార్యక్రమం సాగేట్టుచూడండి. కాలవ్యాపనమాత్రం చేయకండి.

"ఆలస్యాదమృతం విషం" అన్నాడు శాస్త్రకారుడు. ఏమైనా యీసమావేశం యేర్పాటు చేయడంమాత్రం సమర్థనీయమైనది.

◆ ◆ ◆

పెళ్లిళ్లపురాణం

సవరణ:- గతవారంలో రేబాలవారి పెండ్లి వివరం ప్రకటించబడినది. దానిలో వధువు రేబాల రామిరెడ్డిగారికుమార్తె అనివున్నది. అది పొరపాటు. రేబాల పేరారెడ్డిగారి కుమార్తె అని చదువుకోవలెను.

నెల్లూరు బజారు

మొలగొలుకులు	పుట్టి 1.కి	రు	395-0-0
జి. బి. నెం. 24	,,		385-0-0
యర్రకేసర్లు పాతవి	,,		320-0-0
యర్రకేసర్లు కొత్తవి	,,		285-0-0
తెల్లకేసర్లు కొత్తవి	,,		290-0-0
రాగులు	,,		410-0-0
జొన్నలు	,,		520-0-0
మొలగొలుకులుబియ్యం 1వ రకం	70 సేర్లు		49-8-0
,, 2 వ రకం	,,		48-8-0
నూకలు బస్తా			40-0-0
యర్రబియ్యం పాతవి బస్తా			40-0-0
యర్రబియ్యం కొత్తవి	,,		35-0-0
[illegible]లు	తూము 1.కి		42-0-0
పెసలు	,,		24-0-0
పిల్లి పెసర్లు	,,		23-0-0
పెసలు	,,		28-0-0
మినుములు	,,		36-0-0
కందులు	,,		24-0-0
తేళమిర్చి	వీ. 1.కి		4-12-0
ఉల్లిపాయలు	,,		3-4-0
చింతపండు	,,		1-6-0
బెల్లము	,,		1-4-0
కొత్తవంకాయలు	,,		2-6-0
గోధుమలు సేరు			0-9-0
,, 2 వ రకం			0-8-0

వెండి బంగారం

బంగారు సవర 1.కి	57-0-0
సవరన్ బంగారు	52-0-0
వెండి తులం	1-8-0

* * *

ఈశ్వరకోటజిల్లా ఇత్తడాల కొరకు దాచి లేబడినందున బజారులో దొరకడంలేదు. కాయధాన్యాలధరలు యథాతథంగా వున్నవి. బియ్యం ధరలలో మార్పులేమీ లేవు.

నీటిమట్టాలు

పెన్న నెల్లూరు ఆనకట్ట	11. 2 అ.
,, సంగం ఆనకట్ట	10. 6. అ.
కలిగిరి రిజర్వాయరు	20 3 అ.
కల్లూరు ,,	15. 8. అ.
వర్వేకల్లి ,,	9. 7. అ.

నెల్లూరు ఆనకట్టమీద టారిఫ్ లేదు

స్టేట్‌కౌన్సిల్ సభ్యత్వాలు

(1వ పేజీ తరువాయి)

రాజీనామా యిచ్చి, సంజీవరెడ్డిగారికి సహాయపడ్డ అద్దూరు బలరామిరెడ్డిగారిని కాంగ్రెస్ పార్టీని నియమించింది. సంజీవరెడ్డిగారి స్థానానికి యితరపార్టీలతో సంప్రతింపులు జరిపి, బలాన్ని చూచుకున్న తర్వాత నిర్ణయించుటకు నిశ్చయించినట్లు తెలుస్తున్నది. గోపాలరెడ్డిగారికి ఏదో టెక్నికల్ ఆక్షేపణవల్ల యీ ఎన్నికకు నిల్చే అవకాశం లేదని తెలుస్తున్నది. అందువల్ల గోపాలరెడ్డిగారు స్టేట్ కౌన్సిలుకు పోయేట్లక్కా వుండరు. సంజీవరెడ్డి స్థానమంటే తీవ్రమైన పోటీలో నెగ్గవలసి వుంటుంది. ఆస్థానానికి మొసలికంటి తిరుమలరావుగారిని నియమించవచ్చునని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

నేషనల్ లాడ్జి

220 గోవిందప్పనాయకవీధి,
మద్రాసు-1.

★

మీ యింట్లోగూడా యింత సుఖంగా వుండదు. తృప్తికరమైన భోజనం - వంటాంతో అమర్చిన కొత్తగా కట్టిన రూములు - స్నేహితులవంటి ఆదరణ

రండి – చూడండి

బోర్డింగ్ & లాడ్జింగ్

శ్రీ వాణీ ట్యుటోరియల్

స్కూలు - మంటపాలవీధి-నెల్లూరు
S. S. L. C. ఆంధ్రమెట్రిక్ విద్యార్థులకు మంచిశిక్షకులతో ట్యూషన్ ఇవ్వబడును.
(All Subjects Taught)
Join Soon. Moderate Fees.
బాలికలకు ప్రత్యేక తరగతి ఏర్పాటు.
వివరములకు:- డి. శ్రీనివాసరావు,
డైరెక్టరు.

మీ పశువులకు

మట్టెంపాడు బీడు

[దక్షిణం పాలెం]

వివరములకు:-
బంధువుల నరసింహమూర్తిగారు,
బి. ఏ. బి. యల్.
జవహరిలాల్ రోడ్డు – నెల్లూరు.

నెల్లూరు ముచ్చట్లు

— విమర్శకుడు —

బోర్డు మెడికలు స్టోరు

జిల్లా బోర్డు సెంట్రల్ మెడికల్ స్టోరును గూర్చి స్పెషలాఫీసరుగారికి నివేదించదలచాము. ఈ స్టోరును గూర్చి నెల్లూరులో స్థానికంగా వుండే ప్రముఖ ఆయుర్వేద డాక్టర్ల మధ్యనుంచే ఒక కమిటీని నియమించడం బాగుంటుందని యిదివరకు సూచించాము. కాని జిల్లాబోర్డు ప్రెసిడెంట్లు దాన్ని గమనించలేదు. పార్టీతత్వాలు వారిముఖాన వ్రాసియున్నందున వారు గమనించడానికి వీలులేని పరిస్థితులుగూడా వుండేది నిజం. స్పెషలాఫీసరు, పెర్సనల్ అసిస్టెంటు గార్లకు అలాంటి పార్టీ తత్వాలకు అవకాశం లేదు గాబట్టి ప్రజలక్షేమదృష్ట్యా వారు చేయడానికి అవకాశం వుంటుంది గాబట్టి వారికి నివేదిస్తున్నాము.

అవిధంగా ఒక కమిటీని వేసినయెడల వారు అనుభవజ్ఞులు, ఔషధములు తయారుచేయుటలో ఆరితేరినవారు గాబట్టిన్ని, ఔషధాలు నిర్దుష్టంగా తయారవుతున్నవా లేదా అని పరిశీలించడానికి, అక్కడుండే డాక్టరుకు అవసరసలహాలివ్వడానికి, సరఫరాచేసే మందువస్తువులు సరిగ్గా వున్నవా లేదా అని తనిఖీచేయడానికి అవకాశముంటుంది గాబట్టి అట్టికమిటీని వేయవలసిందిగా కోరుచున్నాము. రూరల్ డిస్పెన్సరీలనుండి మందులు సరిగ్గా లేవని అందిన వార్తలనుబట్టి అవి నిజమా అబద్ధమా అనే విషయం అట్లావుంచి అటువంటి అపవాదం రాకుండా చేయడానికి యీ కమిటీ అత్యంత అవసరము. ఔషధాలు తయారుచేయుటలో స్టోరులో ఒక డాక్టరు మాత్రమే వున్నాడు ఇంకో డాక్టరు కూడ అవసరము. ఔషధాలనుగూర్చి అపవాదం రాకుండాచేయడానికి వెలగల వస్తువులను కొలిపేటప్పుడు యీ కమిటీ సభ్యులలో ఒకరిని గాని లేక జిల్లాబోర్డు సెక్రటరీ సమక్షంలో గాని కొలిపినయెడల అపవాదానికి తావుండదు.

50 వేలవరకు ఖర్చుపెట్టి ఔషధాలను తయారుచేసేటప్పుడు విక్రయశాలగూడ ఒకటి వున్నయెడల ప్రజలకు యెంతో ప్రయోజనకరంగాను, బోర్డుకు లాభదాయకంగాను వుంటుంది. నెల్లూరులో చింతలూరు వారివి, జాండూ మున్నగు మందులు నెలకు 3, 4 వేల రూపాయలవరకు యిచ్చట అమ్ముడుపోతున్నవి. వీటిమీద అధమం వెయ్యిరూపాయలైనా లాభముంటుంది. కావున మంచి మందులు తయారుచేసి సేల్సు డిపో పెట్టినయెడల బోర్డుకు, ప్రజలకు లాభదాయకము. మంచి మందులు లభించడం, సరసంగా లభించడము బోర్డుకు లాభదాయకంగా వుండడము దీని ప్రయోజనాలు. ఈ సేల్సుడిపోలో ఒక్క ఆయుర్వేద డాక్టరును నియమించినయెడల రోగులకు ఉచిత సలహాయివ్వడము, అందువల్ల యెక్కువ విక్రయంగావడానికి అవకాశముంటుంది. స్థానికంగా ఒక్కో ఆయుర్వేద మందులవల్ల నెలకు 7, 8 వందలరూపాయలవరకు కమిషన్ ముట్టుతున్నది కావున యితరులకు కమిషన్ యివ్వకుండా మన డాక్టర్లే అమ్మినందున ఆ లాభం బోర్డుకు వుంటుంది. కావున యీ విషయం స్పెషలాఫీసరు ఆలోచించవలెను.

ఈ డ్రగ్‌స్టోర్సుకు 10, 15 సంవత్సరాలుగా ఒక కంట్రాక్టరు వుంటున్నాడు. సుమారు 30 వేల రూపాయలవరకు మందువస్తువులు వున్నప్పుడు బహిరంగ ప్రకటనచేసి యెక్కువ టెండర్లు వచ్చేటట్లు చేయడం అవసరము. మరిన్ని మందువస్తువులు విక్రయించే పెద్దపెద్ద స్టోర్లనుంచి టెండర్లు తెప్పించుకోవడంగూడా మంచిదేమో. కస్తూరి, గోరోజనము, కుంకుమపువ్వు యిత్యాది వెలగల వస్తువులు లాభియాగా మున్నగు కంపెనీలద్వారా తెప్పించుకోవడం బాగుంటుంది!

• • •

కనుమర్ల హనుమంతం, వి ఈశ్వరరెడ్డి లీడర్లనీ, జిల్లాలో 14 వరకు రెగులర్ డిస్పెన్సరీలు వున్నప్పుడు, ఒక్క మాదుగూరు, యల్లాయపాళెంలకు మాత్రమే 10 సంవత్సరాలనుండి మార్చుతున్నారని, తక్కినచోట్లకు మార్పుదంలేదని ఒక ఆక్షేపణ నిజంగా యిది గమనించవలసిన విషయమేగదా?

• • •

మరొకవిషయం:- కోవూరు వాస్తవ్యులు స్వర్గీయ సున్నపురెడ్డి శేషురెడ్డి గారు కొంత ఆస్తిని జిల్లాబోర్డుకు దఖల్ పరచి, దాన్ని విక్రయించిన మొత్తంతో కోవూరులో తనపేర ఆయుర్వేద ఆసుపత్రిని స్థాపించవలెనని యేర్పాటు చేసియున్నాడు. దానిలో చాలా కుంభకోణాలు జరిగినవిపోగా చివరకు లక్షాపదివేల రూపాయలు దాకా బోర్డుకు డబ్బు లభ్యమైంది. ఆ కార్యం చాలా ఆలస్యమౌతున్నది. ఇందువల్ల యితర దాతలకుగూడ స్థానిక సంస్థలకు ట్రస్టుచెప్పి ఒప్పచెప్పాలంటే జంకుతున్నారు. కావున మీరు త్వరగా ఆ కార్యక్రమాన్ని నెరవేర్చాలని కోరుచున్నాము.

• • •

టవున్‌హాలు ట్రస్టుబోర్డు

టవున్‌హాలు ట్రస్టుబోర్డుకు మునిసిపాలిటీ ప్రతినిధిగా శ్రీ కుమ్మలచర్ల గోపాలకృష్ణయ్యగారిని, గత 24 తేది జరిగిన కౌన్సిల్ సమావేశంలో నియమించారు. ఏ. బి. యం. గరల్సు హైస్కూలువద్ద పొట్టి శ్రీరాములుగారి విగ్రహప్రతిష్ఠాపనకు అనుమతిస్తూ, టవున్‌లో 20 వేల రూపాయలు వెచ్చించి విద్యుద్దీపాలను అభివృద్ధిచేయుటకు తీర్మానించారు. ఠక్కర్ బాపా యానాది హాస్టలుకు రూ 100 లు, ప్రోగ్రెసివ్ యూనియనుకు రూ 50 లు విరాళాలిచ్చుటకు నిర్ణయించారు.

• • •

శాస్త్రులవారి శతాబ్ది మహోత్సవం

శ్రీ వేదము వేంకటరాయశాస్త్రులవారి శతాబ్ది మహోత్సవ సందర్భమున జరుపబడు అభినవ వ్యాసరచనల పోటీపరీక్షలకు గడువు డిసెంబరు 1 వ తేది వరకు పొడిగించబడినట్లు శ్రీ గుఱ్ఱం సుబ్బరామయ్యగారు తెలుపుచున్నారు. యింకా వివరాలు ప్రోగ్రెసివ్ యూనియను వారిని అడగండి.

• • •

చెడుగుడు పోటి

నూజివీడులో జరిగిన చెడుగుడుపోటీలో నెల్లూరు కిశోర్ యువజన క్లబ్బువారు పాల్గొని కోలంకొండ, ఒట్టిగుడిపాడు, గంపలగూడెం టీములనూ ఓడించి క్వార్టరు ఫైనల్సుకు వచ్చి, తర్వాత మద్రాసునుంచి ఒలింపిక్ ప్లేయర్సులో కూడియున్న బందరు క్లబ్బుల టీములో ఆది 12-18 స్కోరుతో ఓడిపోయినారు. మన నెల్లూరు అఖిలభారత చెడుగుడు టోర్నమెంటులో క్వార్టరుఫైనల్సుకు రావడం యిదే ప్రథమం. కిశోర్ క్లబ్బును అభినందిస్తున్నాము.

• • •

11-వ ఆంధ్రరాష్ట్ర ఇనాం రైతు మహాసభ

నవంబరు 15 తేది ఆదివారం విజయవాడ శ్రీ రామమోహన లైబ్రరీ హాలులో కృషికార్‌లోక్ లెజిస్లేచర్‌పార్టీ నాయకులు శ్రీ గౌతు లచ్చన్న యం. యల్. ఏ. గారి అధ్యక్షతన జరుగుతుంది. శ్రీ ఆరెకపూడి రామనాథం బి. ఏ. బి. ఎల్. గారు మహాసభను ప్రారంభిస్తారు.

ఉదయం: 9 గంIIకు విషయనిర్ణయసభ

మII 2-30 గంIIకు మహాసభ ప్రారంభం

యినాంరైతులెల్లరు యీసమావేశమునకు హాజరై సభను జయప్రద మొనర్చవలసిందిగా ఆహ్వాన సంఘంతరపున దేవినేని రామకోటయ్య, కొరాటు వెంకటేశ్వర్లు, చెలసాని వెంకటకృష్ణారావు గారలు కోరుచున్నారు.

అధికారవర్గం

నెల్లూరు టవున్ సర్కిల్ యస్. మాధవరావుగారిని డిప్టిసూపరింటెండెంటుగా విజయనగరం నియమించారు. క్రయంబ్రాంచి రామచంద్రరావుగారికి చార్జియిచ్చి వెళ్లిపోయినాడు. ఇక్కడికి యింకా యెవ్వరినీ నియమించలేదు.

మాధవరావుగారు వ్యక్తిగతంగా మంచివాడు. సర్కిల్ యిన్స్పెక్టరు యెట్లాటివాడో టవున్‌లో ప్రజలకు అంతగా తెలియదు. అంటే ఆయన బైట కాలుపెట్టిన పాపానపోలేదుగదా!

అసలు మమ్మల అడిగితే సీనియారిటీనిబట్టి గాక, శక్తిసామర్థ్యాలనుబట్టి ప్రమోషన్ యివ్వమంటాను. సీనియారిటీనిబట్టి ప్రమోషన్లు యిచ్చినందువలనే చెత్తసరుకు యెక్కువగావుండి ఆ పాలన మందకొడిగా నడుస్తుంది.

• • •

నెల్లూరు మునిసిపల్ కొత్తకమీషనర్ అప్పిరెడ్డిగారు 31 తేది చార్జితీసికున్నారు.

పాతకమీషనర్ విశ్వనాథరెడ్డిగారిని గూర్చి కొత్తగా చెప్పవలసినదేమీలేదు.

• • •

క్రైంబ్రాంచి పోలీస్‌స్టేషను దర్గామిట్టనుండి ఎట్టకేలకు సంతపేటకూడలి దువ్వూరు నారాయణరెడ్డిగారి బసకు మార్చినసంగతి తెలిసేవుంటుంది. అది రైల్వే ఫీడరురోడ్డుకు మార్చుమనేటి మాకోర్కె నిల్వలో వేయున్నది.

• • •

మూలపేట పోలీసుస్టేషను గూడ రాయాజీ వీధి తూర్పుగానున్న ట్రంకురోడ్డులో ఇదివరకు వాకోటలున్న కొత్తకోటమునకు మార్చబడినది. ఇది అవసరమైన మార్పు.

• • •

త్రాగుడుకేసు

నెల్లూరు నవాబుపేట పోలీసు 29-10-53 తేది ఫుడ్‌హావుస్ కాలనిలో దాడిచేసి 5 గురు త్రాగుబోతులమీద కేసుపెట్టగా తలా ఒక్కొక నెల కఠినశిక్ష విధించబడినది. యిందులో యింటి య్యంతదారు వనుపురేటి వెంకయ్యవద్ద 3 శీసాలు స్పిరిట్ వున్నందుకు కేసుకేసు విచారణ జరుగుతున్నది.

• • •

నారాయణరెడ్డిపేట ఆత్మహత్య

వెంకటాచలం సమీపం రామన్నపాలెం గ్రామం - పెంచెట్ల వెంకటేశ్వర్లు స్వగ్రామంలో నేరపూరిత దుష్ప్రవర్తనకు పట్టుబడి అక్కడక్కడ తిరిగి చివరకు నెల్లూరు జిల్లా నారాయణరెడ్డిపేట చేరి మాస్టర్ టేలర్ కన్నా కోటమ్మ వద్ద 19-8-0 లు కట్టులడి కట్టాడనీ, అక్కడా పనిలేక జండా ఎత్తివలసి పాత్రసామాను వగైరాలతో ఆయన వుంపుడుకత్తె తనకు కోటమ్మను ముందుగా నెల్లూరుకు పంపించాడనీ, ఇంతలో బాకీదారు కన్నా కోటమ్మకు తెలిసి ఆమె, తనయిలాగా మనుష్యులను వచ్చి అతన్ని దూషించి కస్తీకేశారనీ, అతను తట్టుకోలేక నెల్లూరుకు పోయివుండే తనవుంపుడుకత్తె కోటమ్మను తోడుకవచ్చి ఆమెకొక్కే పరిష్కరిస్తానని చెప్పినాడనీ, అతన్ని ఒకయింటిలో బిగించి కోటమ్మకోసం మనిషిని పంపించారనీ, యింతలో వెంకటేశ్వర్లను బిగించిన యింటి ఆసామివచ్చి తలుపుతీసేటప్పటికి వెంకటేశ్వర్లు వురిపోసుకొని చచ్చివున్నాడనీ, స్థానిక తగాదాలను పురస్కరించుకొని వెంకటేశ్వర్లను హత్యచేసినట్లు పోలీసురిపోర్టు చేశారనీ, విచారణలో ఆత్మహత్యేనని తేలిందనీ, శవపరీక్ష చేసిన డాక్టరుకూడా "యితరగాయాలులేవు బ్రతికివుండగానే వురిపోసుకొని వుంటా"డని అభిప్రాయమిచ్చాడనీ తెలుస్తున్నది. యిది జరిగింది 25-10-53 తేది. విచారణ జరిపింది రూరల్ సర్కిల్ వెంకయ్యనాయుడుగారి బృందమని తెలుస్తున్నది.

• • •

సిద్దారెడ్డి రంగారెడ్డిగారి మరణం

గూడూరు వాస్తవ్యులు, మైకావ్యాపారి, ప్రముఖరైతు, సిద్దారెడ్డి వెంకటసుబ్బారెడ్డిగారి సోదరులు, సిద్దారెడ్డి బాలకృష్ణారెడ్డిగారి పినతండ్రిగారైన సిద్దారెడ్డి వెంకటరంగారెడ్డిగారు హృద్రోగంతో 23-10-53 రాత్రి గూడూరులో స్వగృహమున హఠాత్తుగా చనిపోయిరి. వీరి కుటుంబ - బంధు - మిత్రబృందానికి మా సానుభూతి తెలుపుచున్నాము.

• • •

కాసుఖేల రామచంద్రరావుగారి నిర్యాణము

నెల్లూరు వాస్తవ్యులును, చాలా కాలం డిస్ట్రిక్టుబోర్డు సెక్రెటరీగావుండి, మునిసిపలు కమీషనరుగా కొంతకాలంపనిచేసి రిటయిరయినారు. జిల్లాబోర్డులో వుండినపుడు వీరు నిలదిపోతే యీ జిల్లాబోర్డు సాగుతుందా అనేంత సమర్థతను ఋజువుచేసియున్నారు. వీటికంటే ముఖ్యం ఆంధ్రదేశంలో ముఖ్యమైన సంస్థగా పేర్కొనబడే ప్రోగ్రెసివ్ యూనియన్ స్థాపకులలో వీరొకరు. రావుగారు 30-10-53 తేది తన 70 వ యేట చనిపోయినారని తెలుపుటకు విచారించుచున్నాము. వీరి కుటుంబానికి మా సానుభూతి.

• • •

రైలుక్రిందబడి మరణం

వరదగుపాడువద్ద 111 మైలు సమీపమున 5.11.53 ఉదయం మద్రాసుకువెళ్లే ప్యాసింజరు క్రిందపడి 16 ఏండ్ల కుర్రవాడు మరణించాడు. ఇతడు కోవూరు వాస్తవ్యుడని, దూకి తల పలుక్కుడని తెలుస్తున్నది.

• • •

గూడూరువద్ద 4 తేదిరాత్రి బండి స్టేషనులోకి రాబోతుండగా టికెట్టులేని వరంగల్లువ్యక్తి ఒకతను దిగినందున కాలు బండిక్రిందబడి మోకాలివరకు తెగిపోయిందని గూడూరు ఆస్పత్రిలో చేర్చబడ్డాడని తెలుస్తున్నది.

• • •

భిక్షుకరాలు మృతి

1-11-53 నెల్లూరు రైల్వేస్టేషను వద్ద వెళ్లే దారిలో ఒక అనాథ స్త్రీ మరణించియుండెను. పోలీసు విచారణలో దక్షణాది భిక్షుకురాలని తేలింది.

● కొంత 6 వ పేజీలో

కాంతినియా
ఆయిల్
(రిజిష్టర్డు)

మీ వెంట్రుకలు
ప్రకాశవంతముగ
నుండును

పూర్వంనుంచి మీకు ప్రియమైనది.
వెంట్రుకలూడుటనాపి వెంట్రుకల పెం
చును. కుదుళ్లపై పనిచేసి ఆరోగ్యవంత
ముగా నల్లగా నుంచును. చల్లదనమి
య్యును.
శాంపిల్‌కు 4 అణాల బిళ్లలంపండి.
Anglo Indian Drug & Chemical Co.
BOMBAY-2



పొన్నూరు - నిడుబ్రోలులకు విద్యుచ్ఛక్తి - శకునాలసభ - మడమనూరుకలరా - కోట హైస్కూలు - కంకిపాడు సమావేశం - సూళ్లూరుపేట గోదావరినిధి - తాటిపర్తి టపాలు - శృంగవరపుకోట పంచాయితీ అధ్యక్షులసంఘం - కావలిలో కవి దేవులపల్లి—

పొన్నూరు, నిడుబ్రోలులకు విద్యుచ్ఛక్తి

పొన్నూరు, నిడుబ్రోలు పంచాయితీలకు విద్యుచ్ఛక్తిని సరఫరాచేయుటకు ప్రభుత్వం అనుమతించిందని తెలుస్తున్నది. దీనికొరకై రూ 40,455 లు కేటాయించారటకూడా. ఈ పనిని త్వరగా సాగించవలసిందిగా విజయవాడ సూపరింటెండింగు ఇంజనీరు ఆదేశింప బడ్డాడటకూడా. వచ్చేజనవరిలోపుగా యీ పని పూర్తిగావచ్చుని ఆశిస్తున్నారు. —ఓ. వి.

* * *

శకునాల సభ

కర్నూలుజిల్లా శకునాల గ్రామంలో లోక్‌పార్టీసభ జరిగింది. జిల్లా లోక్‌పార్టీ కార్యదర్శి శ్రీ యం. వెంకటయ్యగారు అధ్యక్షత వహించారు. గిరజనివారల గోడును పెద కేముల చెన్నప్పగారు వినిపించారు. వెంకటయ్యగారు లోక్‌పార్టీ సహకారమిస్తామని స్పష్టంగా ముందుకువచ్చి, తమ శక్తిగా మంత్రివర్గంలోకి ల చ్చ న్న ను తీసుకోవలసిందిగా కోరినా, దానిని (ప్రో) సిపిసి, వ్యక్తిగతంగా తిమ్మారెడ్డిగారిని తీసుకోడం నిరంకుశత్వమని విమర్శించారు. రాజధాని నిర్ణయంలో శాసన సభ్యులకు ఓటింగుస్వేచ్ఛ ఇవ్వాలని కోరారు. చెన్నప్పగారు అధ్యక్షులుగా, తీపన్నగారు కార్యదర్శిగా, మరి ఏడుమంది సభ్యులతో గ్రామ లోక్‌పార్టీ సంఘం ఏర్పాటు చేయబడింది. చెరువును బాగుచేయించాలని, కనీసం గిరజనివారికి తమ్మకొండ బంజరును పంచుకివ్వాలని, రైతులకు తక్కావిఋణాలివ్వాలని తీర్మానాలు గావించారు. —ఓ. వి.

* * *

మడమనూరుకలరా

నెల్లూరుతాలూకా మడమనూరులో కలరా వ్యాపించింది. కదిరోజులు యిాకల నలుగురు చనిపోయారు. హెల్తువారు మందిచ్చిందరులు పాడైపోయారుకూడా! ఇప్పుడు వైద్యమంతకు తగిలివున్నది. ఆరోగ్యశాఖవారు ఇంకా కొంత ముమ్మరంగా నివారణచర్యలు జరుపవలెను.

30.10.53. —ఐకేటి పిచ్చిరెడ్డి.

* * *

కోట హైస్కూలు

కోవ్రి హెడ్మాస్టరుగారు కోటలో కాపురము లేనందువల్ల స్కూలుపట్ల తగినంత శ్రద్ధ వహించుటకు అవకాశంలేకుండా పోతున్నదని ఒకరు అంటోకర చెబుతున్నారు. చంద్రశేఖర రెడ్డిగారూ! ఆ విషయం కొంచెం శాస్త్ర విచారించవలెనయ్యా!

* * *

కంకిపాడు సమావేశం

విజయవాడ తాలూకా లోక్‌పార్టీ సమావేశము కంకిపాడు ట్రావెలర్సు బంగళాలో నెల 28 తేది జరిగింది. రాష్ట్ర ఆర్గనైజరు శ్రీ పామురంతిరావు, జిల్లాఅధ్యక్షుడు శ్రీ పెదర్ల వెంకటసుబ్బయ్య, జిల్లా ఆర్గనైజరు అప్పలాచార్యులుగారలు పాల్గొన్నారు. తాలూకాలో పార్టీ పురోభివృద్ధికి తీసుకోవలసిన చర్యలగూర్చి అప్పలాచారి, చిగురుపాటి వెంకటేశ్వరరావు, భీమవరపు వెంకటేశ్వరరెడ్డి, కవనేందు రామారావు, గరికపాటి కృష్ణరావు ప్రభృతులు చర్చించిరి. అడుసుమిల్లి గోపాలకృష్ణయ్యగారి మరణానికి సానుభూతి తెలియజేయబడింది. —ఓ. వి.

* * *

సూళ్లూరుపేట గోదావరి నిధి

సూళ్ళూరుపేట గోదావరి వరద బాధితుల సహాయనిధిసంఘం వసూలుచేసిన విరాళాల వివరము: కాకంగి రాజగోపాలు రు. 58; తప్పం వర్సయ్యశెట్టి అండ్ బ్రదర్సు 25; కాకాటి శేకరామరెడ్డి 20; అయితా పెదవంగయ్యశెట్టి అండ్ సన్సు 15; జి. కోటయ్య 15; అలకలలక్ష్మయ్యశెట్టి 10; పెన్నం సుంకయ్య 10; షేక్ దస్తగిరిసాహెబు 10; ఏ. జె. రామరత్నం 10; ఏ. వెంకటసుబ్బయ్య 10; ఎం. ఏ. సత్తారు సాహెబ్ 5; చెంచేటి పొన్నుస్వామిశెట్టి 5; యస్. ఏ. రహీంసాహెబు 5; తిరుత్తులికి కాశిల్దారుగారు 5; అగస్త సుబ్బయ్యశెట్టి 5; యస్. మునుశేకం 5; తిరువతి రాఘవయ్య 5; తన్నీరు రాధాకృష్ణయ్య 5; భీమవరం రామకృష్ణయ్య 3; కె. తిరువతయ్య 3; కె. అబ్దుల్ ముకూరు సాహెబు 3; భీమవరం సుబ్రహ్మణ్యం 3; సామిశెట్టి సుబ్బరామయ్యశెట్టి 3; వాకిచర్ల సుబ్రహ్మణ్యంశెట్టి 2; కొండా గోపాలకృష్ణయ్య, కంకణాల సుబ్బమ్మ, మేడా వెంకటసుబ్బయ్యశెట్టి, సీతా మంగమ్మ, యం. కృష్ణయ్య, వి. సుబ్రహ్మణ్యం గారలు తలా 1 రూపాయి, బి. ఎస్. రామాంజనేయులుగారు ఎనిమిదణాలు మొత్తం రూ. 256—8—0 లు వసూలు చేయబడింది. —కాకంగి రాజగోపాల్, అధ్యక్షుడు.

* * *

తాటిపర్తి టపాలు

అగ్నిహూరు తాలూకా తాటిపర్తి పోస్టాఫీసుకు టపాలు సంగంనుండి వస్తాయి. కాని ఏట్లో ప్రవాహం వున్నపుడు వారం రోజులకు గాని, యింకా పైగాకూడా టపాలువచ్చుటకు వీలుండదు. అదీగాక కొన్ని సందర్భాలలో ప్రవాహంలో కొట్టుకుపోయే ప్రమాదంకూడా వుంటుంది. ఇదివరకు ఒకసారి యిట్లానే జరిగింది. అందువల్ల టపాలు తాటిపర్తి, విరూరు, నాల్లూరు గ్రామాలకు యిప్పటికోట్రీ వినాపూరు బస్సులో ఏర్పాటుచేస్తే అన్నివిధాలా సౌకర్యంగా వుంటుంది. అట్లాగా కుండా పొదలకూరునుండి రన్నరుద్వారా ఏర్పాటుచేయవచ్చు. పోస్టుశాఖవారు యీ యిాకెంటిలో ఏదో ఒక మార్గాన సౌకర్యం కలుగచేయవలసిందిగా కోరుతున్నాము.

—పెంచుర్ల సుబ్బారెడ్డి
ప్రెసిడెంటు, యువజనసేవాసంఘం.

* * *

శృంగవరపుకోట పంచాయితీ అధ్యక్షుల సమావేశం

విశాఖజిల్లా శృంగవరపుకోట తాలూకాలోని పంచాయితీల అధ్యక్షుల సమావేశం గత 28 తేది శృంగవరపుకోటలో జిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీ వి. అప్పారావుగారి అధ్యక్షతన జరిగింది. తాలూకాసంఘానికి కొత్తకవలు పంచాయితీ అధ్యక్షుడు శ్రీ తీగల వెంకటరమణయ్యగారు అధ్యక్షులుగా, కానిగినైడుకల్లి [శృంగవరపుకోట పంచాయితీ అధ్యక్షుడు] గారిని కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

* * *

గత 29 తేది శ్రీ అప్పారావుగారి అధ్యక్షతన జరిగిన రైతులసమావేశంలో రాయలసీమకన్నా వెనుకబడివున్న శృంగవరపుకోటను కమ్యూనిటీ ప్రాజెక్టుక్రింద చేర్చాలని, ఈ తాలూకాతో పాటు, విజయనగరం తాలూకాకుకూడా పారుదల వసతిని కలుగజేసే గంటికొండ ప్రాజెక్టును, పీరవల్లి తాలూకాకువసరించే అరండేలుదామును వెంటనే నిర్మించాలని తీర్మానించబడింది. 17 మంది సభ్యులతో తాలూకా యిరిగేషన్ కమిటీ ఏర్పరచబడింది. —ఓ. వి.

* * *

కావలిలో దేవులపల్లి

కావలి కళాశాలకు వచ్చిన ప్రఖ్యాతకవి, సినిమారచయిత శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి సాహిత్య సేవను అభినందించిన సందర్భంలో గత 25 తేది సభ జరిగింది. ప్రిన్సిపాల్ శ్రీ రామానుజరావునాయుడు గారు అధ్యక్షత వహించారు. కృష్ణశాస్త్రిగారు తమను ఆహ్వానించడం కృష్ణశాస్త్రిగా గాదని, 'మల్లీశ్వరి' రచయితగానని చమత్కరించిరి. శాస్త్రిగారు తన విద్యాభ్యాసము, జీవితాన్ని సూచించి విద్యాలయ వాతావరణం అందంగావుండాలని, పరిశుభ్రముగా వుండవలె విద్యాభ్యాసానికనువుగా వాతావరణం వుండాలని సూచించారు. కాకినాడ - పీఠాపురం రాజాగారి కళాశాల ప్రిన్సిపాల్ స్వర్గీయ రఘుపతి వెంకటరత్నం నాయుడుగారితో రామానుజరావుగారిని పోల్చిరి. —మా. వి.

జమీన్ రైతు చందా

సంవత్సరచందా	రు 6—8—0
అర్ధసంవత్సరచందా	3—4—0
విడిప్రతి	0—2—0

రెడ్డి అండ్ కో
(రిజిష్టర్డు)
H. O. గోపాలపురం [తూర్పు గోదావరిజిల్లా]
కుష్టు — బొల్లి
సుఖరోగాది చికిత్సానిపుణులు
కేటలాగు వుచితము.
— విజ్ఞప్తి —
మహాశయులారా!
నెల్లూరు మరియు చుట్టుపక్కల జిల్లాల వారి సౌకర్యార్థం మా బ్రాంచి ఆఫీసు నెల్లూరుపట్నంలో నెలకొల్పబడినది. మా బ్రాంచి ఆఫీసులో మా ఔషధములు కేటలాగులలో నిర్ణయించియుండు ధరలకే మా నెల్లూరు బ్రాంచిలోకూడా కగు సలహాలతో మా ఔషధములే విక్రయించబడును. మా పెద్ద ఆఫీసులో పనిచేసిన తగు అనుభవశాలిని నెల్లూరు బ్రాంచి మేనేజరుగా నియమించి యున్నాము. కావున మా ఔషధములు కావలసినవారు పై బ్రాంచిలో పుచ్చుకొనుట లాభకరము. పృథా శ్రమ, ఖర్చులుతప్పించుకొనుడు.

పాత్రుడుగారి బాల సంజీవిని (Regd,.)
పిల్లల లివర్ & ప్లీను వ్యాధులను నివారించును.
డాక్టరు పిళ్ళా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్
19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు 4. ఫోను నెం 85254 ను.
బ్రాంచి:. 7, సాంబంగసాహేబువీధి - బిల్లూరు (?) - బెంగళూరు.
☞ అన్ని మందుల షాపులలోను దొరుకును

కాకర్ల కామాక్షయ్య
పక్షవాతనివారణడిపో
మా "భుజంగేశ్వరి" గుళికలు (రిజిష్టర్డు) పక్షవాతం, కుదరివాతం, దమ్ము, తిమ్మిర్లను శీఘ్రముగా గ్యారంటీగ కుదుర్చును. మా ఫోటో ఉంబెడ్ మార్కుగల ఔషధము మాత్రమే వాడుడు. వ్యాధివివరము తెలుపుడు - యింతకుమించవలసి ప్రశ్నించండి లేదు.
ఒక వారముకు ఔషధము రూ. 7-0-0 లు. ప్యాకింగ్‌పోస్టేజి వేరు.
"ఆయుర్వేదకేసరి" - "వైద్యవిశారద" "కవిరాజ్" కాకర్ల వెంకటప్పయ్య.
పక్షవాతనివారణ (రిజిష్టర్డు) ఆయుర్వేదప్రాక్టీసు. - 222, కాకర్లవారివీధి - నెల్లూరు.

FOR SALE
TABLET MAKING MACHINE
వాడబడని - రెండు డైస్‌గల కొత్తది -
పేటెంట్లు చేయు మిషను
అమ్మబడును.
వివరాలకు:
డాక్టర్ సి. రామయ్యంగారు,
రంగనాయకులపేట, నెల్లూరు.

ఉచితమైన ఆహారమిస్తే పిల్లలకు జబ్బులేవుండవు!

శిశువైద్యుడు తిరుమలరావు (మద్రాసు) నాలాసరసుడు, స్వారదూరెపి, భారతదేశం లోని పసిపిల్లలకు పుష్టికరమైన ఆహారం ఇవ్వడం ఎంతో అవసరమని ఈయన నొక్కా–ణిస్తున్నారు.

ఐతే, పిల్లలకు ఉచితమైన ఆహారానికి, అందుకు వారికిగల ఆర్థికస్తోమతకు మధ్య తేడా వుంటూనేవున్నది. కాని, డాక్టర్ తిరుమల రావు మాత్రం ఆచరణసాధ్యమైన సలహాల నిచ్చి ఈ తేడాలను కొంతవరకు రూపుమాప గలుగుతున్నారు. గర్భదరిద్రులుకూడా తమ బిడ్డలకు ఇవ్వతగ్గ ఉపాహారాలను ఆయన సూచిస్తున్నారు.

'దేవలు'-తెగించిపని- కాదు, ఉడికబెట్టి పని-ప్రతివారూ తమ పిల్లలచేత దేవలు గనక తినిపించగలిగితే చాలు' అన్నారాయన. దేవలో పిల్లగట్ట లేకపోయినప్పటికీ ప్రతివారూ దేవలు పట్టవచ్చు. ఇందుకు దమ్మిడీకూడా ఖర్చు కాదు. పైగా శరీర నిర్మాణానికి అవసరమైన మాంస కృత్తులు దేవలలో సమృద్ధిగా వున్నాయి. పిల్లలకు మూడో మాసాన్నుంచీ దేవలు ఆహారంగా ఇవ్వడం ప్రారంభించాలని ఆయన వెల్లడించారు.

రెండవమాసంలో పిల్లలకు అరటిపళ్లు ఆహారంగా ఇవ్వవచ్చు. ఇవి కాయచౌకకూడాను. ఈ అరటిపళ్లను కొద్దిగా వేడినీళ్లలో కలిపి గుజ్జుగా తయారుచేయాలి. ఆ తరువాత దీనిని కొద్దిగా వెచ్చచేయాలి' అన్నారాయన.

'పిల్లలచేత తినిపించడానికి ఏమైనా తయారు చేసేటప్పుడు వేడినీటిని మాత్రమే ఉపయోగించాలి' అనికూడా ఆయన హెచ్చరించారు.

నారింజపళ్ల రసం లభ్యం కానివారు తమ బిడ్డలకు ఒకటవ మాసాన్నుంచీ టొమాటోపళ్ల రసాన్ని ఇవ్వవచ్చునని ఆయన సలహాయిచ్చారు. టొమాటోపళ్లను వేడినీటిని ఒకగుడ్డలో వడియ కట్టి, పిండి రసాన్ని తయారుచేయవచ్చు. పిల్లలకు అత్యంతావసరమైన విటమిను 'సి' ఈ టొమాటో పళ్లరసంలో వున్నది.

భారతదేశంలో పిల్లలకు వచ్చే జబ్బులలో సగానికి సగం ఉచితమైన ఆహారాన్ని ఇవ్వకపోవడంవల్ల వస్తున్నవేనని డాక్టర్ తిరుమల రావు తెలియజేశారు.

'ఆసుపత్రికి వచ్చే పిల్లలను చూస్తే కడుపు తరుక్కుపోతుంది' అన్నారాయన విచారంతో. (డాక్టర్ తిరుమలరావు మాట్లాడుతున్నది మద్రాసులో జనరల్ ఆసుపత్రి విషయం. అక్కడ ఆయన శిశువైద్య శాఖలో అసిస్టెంట్ మెడికల్ ఆఫీసరుగా పనిచేస్తున్నారు)

'ఇలా ఆసుపత్రికి వచ్చే పిల్లలలో చాలా మంది కంటిజబ్బులవాళ్లు. ఇందుకు కారణం వారిలో విటమిను 'ఎ' లోపించడమే.

'ఇటువంటి వ్యాధులలో రేచీకటి ఒకటి. చీకటి పడగానే ఇటువంటివారికి వస్తువులన్నీ లీలగా మాత్రమే కనిపిస్తాయి. విటమిను 'ఎ' ఇంజెక్షనులను తరుచుగా కొంతకాలంపాటు ఇస్తే ఈ వ్యాధి నయమవుతుంది.' విటమిను 'ఎ' వారి కివ్వకపోతే, వారికళ్ళు క్రమంగా ఇంకా చెడిపోతాయి. ముందు కళ్లలో పూలు వేస్తాయి. ఆ తరువాత ఈ వ్యాధి ఇంకా ముదురుతుంది. చివరికి కంటిచూపు పూర్తిగా పోతుంది. కంటి జబ్బు ఈ చివరిదశలోనున్న పిల్లలను నేను చాలామందిని చూస్తున్నాను. ఇటువంటి వారిలో కొందరి వయస్సు కేవలం రెండు సంవత్సరాలు మాత్రమే' అన్నారు డాక్టర్ తిరుమలరావుగారు.

పిల్లలకు విటమిను 'ఎ' సమృద్ధిగా వున్న—పళ్లరసం, ముల్లంగి, బీటురూటు, పాలు, కోడిగుడ్లు మొదలైనవాటిని తినిపించి ఇటువంటి వ్యాధులు రాకుండా కాపాడవచ్చు. (కోడిగుడ్డుపాడి ఇవ్వవచ్చును. మాంసాహారులు కోడిగుడ్లంటె ఈ పొడి వాడకూడదను)

డాక్టర్ తిరుమలరావు

ఐతే, డాక్టర్ తిరుమలరావు శాకాహారి. 'పప్పు' పదార్థాలలోకూడా చాలా మాంసకృత్తులున్నాయని ఆయన అన్నారు. ఇలాగే, మాంసకృత్తులు విరివిగావున్న మరొక పదార్థం పాలు. పిల్లలకు మీగడ తీసిన పాలను మాత్రమే ఇస్తూవుండాలి.

పసిపిల్లలకు, కొంచెం ఎదిగిన వారికీకూడా ఇవ్వతగ్గ అత్యుత్తమమైన ఆహారపదార్థాలలో కాడ్‌లివర్ ఆయిల్ ఒకటి. దీనిని కొనడానికి అర్ధణాకంటె ఖర్చుపెట్ట నవసరంలేదు.

ఇండియాలో ప్రజలు తెల్లబియ్యం తినడం మాని ముడిబియ్యం తినడం మొదలుపెడితే వారికి మెండైన పుష్టికరమైన ఆహారం లభించినట్లవుతుందని ఆయన తెలియజేశారు.

'ముడిబియ్యంపైన పొట్టువుంటుంది. ఇందులో పోషణకు చాలా ప్రధానమైన విటమిను 'బి' వుంది. కాని, బియ్యాన్ని తెల్లగా మెరుగు పెట్టడంవల్ల శరీర పోషణకు అవసరమయ్యే ముఖ్యపదార్థాలన్నీ బియ్యంలోంచి పోతాయి. పైగా, ముడిబియ్యం ఉత్తమాహారమే గాక, చౌకకూడానని ఆయన తెలియజేశారు.

ఆహారపదార్థాల పోషకశక్తి విషయంలో అమెరికాలో ఇటీవల జరిగిన పరిశోధనలవల్ల ఆ విషయంలో ఆయనకు గల శ్రద్ధ ఉద్దీపితమైంది. ఇటీవల రెండేళ్ళపాటు, అయోవాస్టేట్ విశ్వవిద్యాలయ ఆసుపత్రియొక్క శిశువైద్య శాఖలో ఆయన రెసిడెంట్ ఫిజిషియన్‌గా పనిచేశారు. అయోవా నగరంలోని ఈ ఆసుపత్రిలో వైద్యమంది రోగులకు మందులు అమర్చబడి వున్నాయి. గత జూలై మాసంలోనే ఆయన అక్కడనుంచి ఇండియాకు తిరిగి వచ్చారు.

ఉచితాహార చికిత్స ఎటువంటి సత్ఫలితాల నివ్వగలదో నేను అమెరికాలో కనిపెట్టాను. ఇటువంటి సత్ఫలితాలను అమెరికాలోని పిల్లలు పొందగా నేను గమనించాను. వారిలో చాల గట్టిమార్పు వచ్చింది. వారి శరీరం బాగా పెరిగింది. బాగా ఎత్తు ఎదిగారు. దేహారోగ్యం, రోగనిరోధక శక్తికూడా వారిలో బాగా పెంపొందినది. ఇలా మంచి మార్పుచెందిన పిల్లలను గురించి పుస్తకాలలో చదివినదానికంటె కళ్లారా చూడడంవల్ల ఉత్తమాహారంయొక్క ప్రాధాన్యాన్ని నేను బాగా తెలుసుకోగలిగాను.

"ప్రజలందరూ ఉత్తమాహారాన్ని తినే ట్లుచేయడానికై అమెరికాలో ప్రభుత్వం గట్టి ప్రయత్నాలు జరుగుతూ వుండడం నేను గమనించాను. అటువంటి ప్రయత్నాలనే, కనీసం కొంతవరకైనా ఇక్కడ మనం చేయడానికి వీలున్నదని నా విశ్వాసం."

ఆయన ఇండియాకు తెచ్చిన వర్చువదానిలో, 'మూడు ఇంజక్షనులను కలిపి ఒక్కసారిచ్చే విధానం' మరొకటి. అంగుడువాపు (డిఫ్తీరియా), ధనుర్వాయువు (టెటనస్), కోరింతదగ్గు పిల్లలకు రాకుండా ఈ విధానం కాపాడుతుంది.

(అమెరికా సమాచారం)

రష్యాలోని పత్రికలు

(4 వ పేజీ తరువాయి)

నిరంకుశంగా ఖరీదైన కొన్ని సెలవులగా జరుగుతూవుంది.

స్వేచ్ఛాయుత పత్రికలు

ప్రజాస్వామ్య దేశాలలోని పత్రికలన్నీ సర్వతోమఖహితమైన పత్రికలని చెప్పడంలేదు. కాని అవి స్వేచ్ఛాయుత ప్రజాతంత్ర సంఘములో వ్యవహరించాయనుటలో సందేహంలేదు. ఆపత్రికలు దేశంలో ప్రజల ప్రతినిధులు పాలిస్తున్నారని గుర్తించి, వారు చక్కగా పాలించేందుకై వారి ముందు వాస్తవవిషయాల నుంచుతాయి.

సత్యాన్ని మరుగుపరుస్తారు

కాని క్రెమ్లిన్‌లోని మనుష్యుల ఆజ్ఞలకు గుణ్యమైన విధంగా తమపాఠకుల మనస్సులను తోహంకుం చేసి కేయడమే కమ్యూనిస్టుపత్రికల ప్రధాన కర్తవ్యం. సోవియట్ ప్రజలు, ఇతర కమ్యూనిస్టు దేశాల ప్రజలు వాస్తవవిషయాలను తెలుసుకోనీయకుండా చేయబడుతున్నారు. ప్రపంచంలో జరిగే విషయాలను కల్పించు లాగా తమ అర్థంచేసుకున్నట్లు వారికి అందజేసు న్నారు. క్రెమ్లిన్ ప్రచారకులు కలిబుద్ధిన అభిప్రాయములనే ఎప్పుడూ ఒకేవిధంగా ప్రచారం గావించబడుతుంది.

తమ ప్రజలు ప్రపంచంలో జరిగిన సంఘటనలను సరిగా తెలిసికొన్నట్లయితే, స్వేచ్ఛాయుత పత్రికలను వారు చూడటం సంభవిస్తే కమ్యూనిస్టుపాలన మూలస్తంభాలు కదిలిపోతాయని, తమ పునాదులు రాజ్యాలలో – ముఖ్యంగా రష్యాలోనే తమ పాలన కూలిపోవచ్చునని, కమ్యూనిస్టు పాలకుల భయం. ఈ కారణంతోనే పాశ్చాత్య రాజ్యాల పత్రికలను తమ ప్రజలను చూడనీయకుండా చేయడం, స్వేచ్ఛాప్రపంచమంతటి వార్తాప్రసరణను విన నీయకుండా చేసేందుకు కమ్యూనిస్టు పాలకులు కల్లుతారు.

ప్రతి పౌరుడు సరియైన నిర్ణయంచేయుటకు కచ్చితమైన సమాచారమునకు అవకాశమున్న పోటునే అదొక ప్రభుత్వవిధానంగా ప్రజాస్వామ్యంను నుతుంది. దానికి విలక్రింపుగా సోవి యట్ రష్యాలాంటి నిరంకుశ నియంతృత్వ విధానం, వాస్తవ విషయాలకు, సత్యాలను ఇనుపతెరలోని ప్రజలు తెలుసుకోగలిగినప్పుడు కూలిపోతుంది. క్రెమ్లిన్ నాయకులకు యీ విషయం బాగా తెలుసు. కాబట్టే కమ్యూనిస్టు పాలకులు బానిస పత్రికలను నిర్వహిస్తుంటారు.

మనం మన సాంప్రదాయ స్వాతంత్ర్యాలను కాపాడుకోవాలంటే, మనందరం స్వేచ్ఛాయుత పత్రికలను పోషించి ప్రోత్సహించాలి. గులాము పత్రికల ప్రమాదాన్ని గమనించవలెను.

నెల్లూరు సబ్ కోర్టులో

I. P. No. 40 of 1953.

కరిది రెడ్డి బలరామిరెడ్డి —పిటీషనరు.

లింగారెడ్డి వెంకటరెడ్డి —రెస్పాండెంటు.

రెస్పాండెంటుకు తెలియజేయునది యేమనగా:- యీ కోర్టులోను పిటీషనరు నిన్ను ఇన్సాల్వెంటుగా తీర్మానించవలెనని కోరుతూ యీకోర్టులో పిటీషను దాఖలుచేసి యున్నాడు. నీకేమైనా ఆక్షేపణ అన్నయెడల పై కోర్టువారి యెదుట 21—11—53 తేదిన పగలు 11 గంటలకు హాజరై తెలుపుకోవలెను.

—కె. వి. రమణారెడ్డి, పిటిషనర్ అడ్వకేట్.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

E. P. 711 of 53. S. C. S. 730 of 52.

భూనాటి మాలకొండయ్య —వాది.

త్వరకవి మహాలక్ష్మమ్మ —ప్రతివాది.

యీ కేసులో ప్రతివాదితాలూకు ఇందు క్రింద వివరించిన షెడ్యూలు దాఖలా ఆస్తిని వాది యీ డిక్రీని బట్టి వేలమువేయ కోరియున్నాడు. వేలము వాయిదా 7—12—1953 తేదికి వేసియున్నారు. గనుక వేలములో పాడదలచినవారికి యీ వర్తమానము తెలుపబడుచున్నది.

— షెడ్యూలు —

(1) నెల్లూరు రి. డి. ఇలాకా నెల్లూరు సబ్ రి. లో చేరిన నెల్లూరు II బిట్టు ఉపమ్యాగా సోమలు పేటలో నెం 239 రు పట్టాదాఖలా కొత్త మెట్ట సర్వే నెం 1576/20 రు C. A. 189 రు యీ 6—44 ట్లలోని నెల్లూరు మునిసిపల్ 4—వ వార్డు డోరు నెం 216-A రు గల మిద్దె పెంకుటిల్లు ఖారీస్థలమునకు హద్దులు: [తూ] రోడ్డు [ద] కొడవలుగుండ్ల అప్పలాచార్యులస్థలం [ప] మన్నేపల్లి రామకృష్ణారావుగారి కైరాల స్వంత ప్రహరీగోడలు [ఉ] రావులపూడి కృష్ణయ్యస్థలం. యీహద్దులలోని 2881/16 చదరపుఅడుగులు, అంకణములు 40—9/144 అన్నూ ఇందులో ముందు పంచమిద్దెసహా 8 అంకణములు కట్టుబడి గల మిద్దె, వెనుక పెంకుటిల్లు 2½ అంకణము అన్నూ, ఇందులోని సిమెంటు తలుపులున్నూ, బావినీళ్ళ సర్వహక్కులున్నూ.

(2) డిటో గ్రామంలో నెం 114 రు పట్టాదాఖలా కోవూరు మాగాణి సర్వే నెం 771 యీ 4—06 ట్లలో ప్రతివాదికి హక్కుఅనుభవంగల యీ 1—0 ట్లకు హద్దులు: [తూ] ఆనం వెంకురెడ్డిభూమి [ద] అందవాని శ్రీనివాసయ్య వగైరాలభూమి [ప] దాటుకాల్వ [ఉ] సర్వే నెం 772 రు భూమి యీ హద్దులలోని యీ 1—0 ట్లు మాగాణి భూమిన్ని, ఇందుకుగల మామూలు హక్కుబాధ్యతలున్నూ. యీ రెండు ఆస్తులమీద గన్నవరం పరశురాముగారి పేర డిక్రీ 26—8—1949 తేదిన రు 2000/- లు న్నూ, 4—10—1949 తేదిన రు 1000/- లున్నూ, 27—3—53 తేదిన చదువుపతి హనుమంతరావుగారికి గల రు 700/- లు అదుమాసపు బాకీలకు లోబడి సర్కారుపాట రు 900—0—0 లు.

—పచ్చేటి విశ్వనాధరావు—వాది అడ్వకేట్.

నెల్లూరు మున్సిపాలిటీ ప్రకటన

ట్రంకురోడ్డులోని మునిసిపల్ కూరగాయల మార్కెట్టు, బంట్లనాడ్లలో 16—11—53 నుండి 31—3—54 వరకు కుదువు వసూలు చేయు హక్కును నెల్లూరు మునిసిపల్ ఆఫీసులో 12—11—53 తేది ఉదయం 9 గంటలకు బహిరంగ ముగా యేలము వేయబడును. వివరములకు మునిసిపల్ ఆఫీసులో కనుగొనవచ్చును.

—డి. విశ్వనాధరెడ్డి — కమీషనరు.

నవారా

* * *

మంచానికి అల్లుకుంటే
నల్లుల పోరు వుండదు
మెత్తగా
హాయిగా
నిద్రపోవచ్చు

అన్ని సైజుల్లో
చిల్లరగా — టోకుగా
దొరకును

కొర్లగుంట రమణయ్య
సంతపేట — నెల్లూరు.

పిల్లవాడు కనుపించుటలేదు

16 సంవత్సరాల వయస్సు, సుమారు 5 అడుగుల ఎత్తు, ఎర్రగా, పండ్లుఎత్తుగా వున్న గోపాల రెడ్డి అను నా కుమారుడు 26—10—1953 నుండి కనిపించుటలేదు. 5-వ ఫారం చదువుచుండిన విద్యార్థి. ఆచూకి తెలిపినవారికి తగిన బహుమాన మివ్వబడును.

—మద్దాళి సుబ్బారెడ్డి,
తినయలి - సూళ్లూరుపేట పోస్టు.

యోగ రత్నాకరము

ఆయురారోగ్యముల గోరువారందరు చదువదగినది ప్రథమ - ద్వితీయసంపుటములు రు 13 లు.
ఖర్చులు ప్రత్యేకము.
డాక్టర్ ఏటూరు శ్రీనివాసాచార్యులు
దండువారివీధి — నెల్లూరు.

ప్రభాతప్రెస్-నెల్లూరు

పెండ్లిపత్రికలు
అన్ని రకముల అచ్చుపనులు
అందముగా చేయబడును.

కనిగిరి డి॥ ము॥ కోర్టులో
E. A. 587 of 1953. E. P. 250 of 1953.
ఒంగోలు O. S. No. 281 of 1951.

పోకపల్లి కోటిరెడ్డి —డిక్రీదారుడు.
కోట వెంకటేశ్వర్లు, ఆ రామయ్య, ఆ రాజలింగం —ప్రతివాదులు - I. D. S.

పై నెంబరు జప్తి అయివుండు ప్రతివాదుల తాలూకు యింటికి సర్కారుపాట రు 1600/- లు నుండి రు 400/- లుకు తగ్గించవలెనని పిటీషను మీద ప్రతివాదులకు 18—11—1953 తేదికి నోటీసులు వాయిదా వేయబడియున్నది. ప్రతివాదులకు ఆక్షేపణ ఉన్నయెడల సదరు తేదిన తెలుపుకోవలయును.

—సి. పురుషోత్తమరావు, డి॥ హెూ॥ ప్లీడరు.

జమీన్దారి రద్దు చట్టం

సవరణల చట్టంతో కలిపి
హైకోర్టు అడ్వకేట్ : శ్రీ ఆర్. వెంకటసుబ్బారావుగారి వ్యాఖ్యానంతోటి
వెల: రు 1—0—0. పోస్టేజి వేరు
జమీన్ రైతు — నెల్లూరు.

నెల్లూరుజిల్లాలో అతివృష్టి

[5 పేజీకొరవ]

కనిగిరి పరిస్థితి

గత 16 తేది నుండి 27 తేది వరకు కనిగిరి తాలూకాలో వర్షాలు విపరీతంగా కురిశాయి. నందనవనం చెరువు తెగిపోయింది. కట్టలు తెగిపోతాయనే భయంతో పాతీపురం దక్షిణపు కాలువదగ్గర కట్టకొండ తెగగొట్టారు. లేని యెడల అసలు చెరువుకే ప్రమాదం సంభవించి వుండేది. సజ్జ కంకుల మండెలు నీలుపుమీద కొంత మొలకలెత్తినవి. జొన్న అంతా నల్లకంకి పడినది. కనిగిరిచెరువు అలుగుపట్టుటం ఇంజనీరింగుశాఖవారు పూర్తిగా తగ్గించివేయడంవల్ల నీళ్లు చాలకుండా పోయినవని పట్టుబడి ఏమి పండదు. ఎగ్జిక్యూటివ్ యింజనీరుగారు యీ చెరువును ఒకసారి తనిఖీచేయగోరుతాము. చెరువులో యింకవరకూ నీళ్లలో సగంకూడా నిలువచేటలేదు.

గురువాజీపేట ప్రాంతంలో పశువులకు జబ్బులు ఎక్కువగా వ్యాపించి రోజుకు 10 కి పైగా చస్తున్నవి. సరైన వైద్యసహాయం లేదు. పశువైద్యశాఖవారు వెంటనే తగినఏర్పాట్లు చేయవలెను.

కనిగిరి —మాకినేని కొండయ్య

* * *

కొండపిపిర్కా రోడ్లస్థితి

పోడవరం నల్లవాగువాగి కొండపి పాలేటి పాడురోడ్డు 9/6, 9/7-8 ఫర్లాంగులు పూర్తిగా గండ్లుపడిపోయినవి. మూసినది నెల్లూరువల్ల పాలేటివాడు పడమరవైపురోడ్డు అర ఫర్లాంగు గండ్లుపడినవి. పాలేటివాడు తూర్పున కూడా రెండు ఫర్లాంగులు రోడ్డు బండికి రాకుండాపోయింది.

సజ్జ బాగా పండినవి. మురుగుజొన్న అతివృష్టివల్ల పండునట్లు కనుపించదు. మెట్టపైర్లు బాగున్నవి.

మారోడ్డుమీద నడిచే ఆటుబస్సులు తిరుగుటలేదు. ప్రయాణీకులకు చాల యిబ్బందిగా వున్నది. స్పెషలు ఆఫీసరుగారు వెంటనే మా రోడ్డును చూచి, తక్షణం మరమ్మత్తు చేయించ గోరుతాను.

పోడవరం —కోవి చవుదరినాయుడు

* * *

కలువాయిచెరువు ప్రమాదస్థితి

మాప్రాంతంలో తెగిన చెరువులకు లెక్కలేదు. చింతలాత్మకూరు, వాగులవెల్లురు, ముదనపర్తి, తెగచెర్ల, తెలుగురాయపురం వగైరా గ్రామాల చెరువులు రూపుమాసి పోయినవి. కలువాయిచెరువు ప్రమాదస్థితిలో వుంది. నూగాని, వాకభూములలో నిలువు లోతు నీరు పారుచున్నది. అలుగువాగు అడ్డగించినందున కలువాయి, కుల్లూరు మధ్య రాకపోకలాగిపోయినవి. వాకభూములలోనుండి యీ అలుగునీరు చేరవలసియున్నది. ఈ చెరువు పడమటివైపు మరొక అలుగున్నదిగాని అదిఎత్తు తూర్పు అలుగు 3 అడుగులెక్కువ. ఇది మాగాణిమీదవున్నది. దీన్ని ఎత్తుతీసి, పడమటి అలుగును తగ్గించమని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా అరణ్యరోదనంగావుంది. కలువాయి చెరువుకట్టలు చాల దుస్థితిలో వున్నవి. చెరువులో 27 అడుగుల నీరుంది.

కలువాయి (27—10—53) —వల్లాంతుల భూపాల్ రెడ్డి

* * *

రాపూరు 12 పదున్లు

ఈవర్షం పైరులకు మంచిది. జొన్న ఇల్లకం నిల్చిపోయింది. చెరువులన్నీ నిండినవి. 33 తెగిపోయినవి. కొన్నిచెరువులక్రింద మెలగోలుకు వున్నది. తాలూకాలో వర్షం సుమారు 12 పదున్లు వుంటుంది.

రాపూరు —రాపూరు సుందరరామయ్య

* * *

నాయుడుపేట

ఈ ప్రాంతంలో 20 పదున్లవర్షం వుంటుంది. మెట్టచెరువులతో కూడా పూర్తిగా నిండినవి. ఆలస్యముగా వర్షములు ప్రారంభమైనందున మెలగోలుకుపైరు పెట్టుటకు అనుకూలము గాదు. ముదిరిన వేసినపైర్లు బాగున్నవి. వర్షపంట వుంటుంది. చెరువులేమి తెగలేదు.

నాయుడుపేట. —ఆదిశేషయ్య (పంచాయితీ అధ్యక్షులు)

* * *

సూళ్లూరుపేట

ఈప్రాంతములో 10 నుండి 15 పదున్ల వర్షంకురిసింది. ఇది పైర్లకు చాలమంచిది. చెరువులు తెగలేదు. వసతులుగలవి నిండినా చాల భాగం చెరువులు నిండలేదు. వర్షమువలన నష్టం బహు స్వల్పమే.

—బద్దెల్పూడి వెంకటనారాయణరెడ్డి,
కోటపోలూరు.

* * *

అభినందనలు

రాపూరుతాలూకాలో అతివృష్టివల్ల కలిగిన నష్టాన్ని స్వయంగాచూచిన శాసనసభ్యులు శ్రీ దశరథరామయ్యగారికి, సత్వర చర్యలకు వుత్తరువు లిచ్చిన కలెక్టరు ప్రత్యేక వుద్యోగవర్గానికి శ్రీ జేగా రామిరెడ్డిగారు కృతజ్ఞతాపూర్వక అభినందనాలందజేస్తున్నారు.

ముఖ్య వార్తలు

(5 వ పేజీ కొరవ)

రైల్వేయింజన్లు

మనదేశంలో 1951 మార్చినాటికి, 8,200 యింజనులు, 20,000 ప్రయాణీకుల పెట్టెలు, 2,02,000 సామాన్లపెట్టెలు వున్నాయి. వీటిలో కాలదోషం పట్టినవికూడా చాలవున్నాయి. ఇంజన్లలో నూటికి 32 వంతులు, ప్రయాణీకుల పెట్టెలలో 36 వంతులు, సామాన్లపెట్టెలలో 24 వంతులు కాలదోషం పట్టాయి. 40 సంవత్సరాలు పనిచేసిన తర్వాత కాలదోషం పట్టిందంటారు. కాలదోషంపట్టిన వాటిస్థానే భర్తీ చేయుటకు, పంచవర్ష ప్రణాళికప్రకారం 100 కోట్ల రూపాయలతో 750 రైల్వేయింజన్లు కొనుటకు విదేశాలకు ఆర్డర్లు యిచ్చారు. 1956 నాటికి యిప్పుడుండేవాటికంటే 400 యింజనులు, 20,000 సామాన్లపెట్టెలు అధికంగా వుంటేనే మన అవసరాలకు సరిపోగలవట.

* * *

అస్సాం కొండజాతులవారి ఘాతుకం

ఇండియా ఈశాన్య సరిహద్దులోవున్న అబోరీ కొండజాతులవారు అన్యాయ్యకర రాయబారంగా వెళ్లిన భారత ప్రభుత్వోద్యోగులను వధించినది. కొండజాతుల అభివృద్ధికి కేంద్రప్రభుత్వం ఎంతో కృషిచేస్తున్నది. కాని సరిహద్దునవున్న యీ కొండజాతులలో ప్రభుత్వ వ్యతిరేకశక్తులు చేరి యిలాంటి విచ్ఛిన్నకరచర్యలు వారిచేత చేయిస్తున్నవి. వాటిని కేంద్రప్రభుత్వం త్వరలో అణచవలసివుంటుంది.

గూడూరు - బిట్రగుంట ప్యాసింజరు

21—10—53 తేదీనుండి నడుస్తున్నది. ఇది ప్యాసింజరు గాదు - లోకల్ గాదు - స్పెషల్ ట్రెయిన్ గాదు. బెజవాడనుండి ఉదయం మద్రాసుకుపోయే సూపర్ఫాస్టుకి బిట్రగుంటలో రెండు ప్యాసింజరు పెట్టెలు కలిపిస్తారు. గూడూరులో ఆ పెట్టెలను వదిలేసిపోతుంది. సాయంకాలం మద్రాసునుండి బెజవాడకు వెళ్లే సూపర్ఫాస్టుకు గూడూరులో ఆ రెండు పెట్టెలను మళ్లీ జోడిస్తే బిట్రగుంటలో వదిలేసి వెళ్తుంది. ఈ రెండు పెట్టెలలో క్లాసు లేవు. భాగ్యవంతులు బీదవారు ఇద్దరూ ఒకటిగా 3 వ క్లాసులో ప్రయాణించవలసిందే. పరిశుభ్రత కరవుగా వుంటుంది. టిక్కెట్టులేనివాళ్ళు ముందుగా దొర్లుతుంటారు. టిక్కెట్టుకొన్నవాళ్లకు చోటు వుండదు. లైట్లుండవు. రాత్రిపూట దీపాలు ప్రకాశంగా చేయకుంటే స్త్రీలకు భీతిగా వుంటుంది.

ఏది యెట్లున్నా యీ మహా దుర్భాగ్యపు యేర్పాటు జిల్లాల కారణంగా డిసెంబరు 15 తేదివరకేనట. దీనివల్ల ప్రత్యేక సిబ్బందిగాని - ప్రత్యేక యేర్పాట్లుగాని - అలాటి ఖర్చులు యేమీ ప్రభుత్వానికి లేవు. గూడూరులో కొత్తగా కోర్టు యేర్పడింది. కావలి, నెల్లూరులలో కాలేజీలున్నవి. కాబట్టి దీనికి క్లాసులు లేకపోయినా పర్వాలేదు. దీనికి గిరాకి ఉండి అని అంచనా. (పార్సిల్ ఎక్స్ప్రెస్ను దొంగలబండి అని పిలుస్తారు) ఆ రెండు పెట్టెలకు లైట్ల సౌకర్యం ఏర్పరచి బిట్రగుంటనుండి గాక కావలినుండి సూళ్లూరుపేటవరకు యీ పెట్టెలను ఆ సామాన్లబండ్లకు తగిలించుకుపోయే యేర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాము.

* * *

ప్రభుత్వ ప్రకటనలో ఈ బండి నెల్లూరు షార్ట్ స్టేషన్లలో నిలుస్తుందని తెలిపలేదు. కాని ఆ స్టేషన్లలోకూడ టిక్కెట్టివ్వడం పోయే టప్పుడు ఆగుతుంది. —మా. వి.

పంచాంగం

ఆంధ్రరాజకీయము

1953 నవంబరు 20 తేదీ గురువారం వృషభరాశి ప్రవేశము ప్రధానసంస్థలకు రోగములు. ప్రభుత్వ సంస్థలలో చిక్కులున్నను, ప్రధానమంత్రికి విశేష గురుదృష్టి సహయోగము కలదు.

విశాఖకార్తె

1953 నవంబరు 6 తేదీనుంచి 12.30 గంటలకు మకర లగ్నములో ప్రవేశమగును. గిరా వృష్టి.

నవంబరు తిధులు

7 శని	కార్తీక శుద్ధపాడ్యమి	రా 11.11గం.వ.	
	విశాఖ	రా 10.38 గంటలవరకు	
8 ఆది	విదియ	రా 12.15 గంటలవరకు	
	అనూరాధ	రా 12.38 గంటలవరకు	
9 సోమ	తదియ	రా 12.52 గంటలవరకు	
	జ్యేష్ఠ	రా 1.46 గంటలవరకు	
10 మంగళ	చవితి	రా 1. 2 గంటలవరకు	
	మూల	రా 2.30 గంటలవరకు	నాగులచవితి
11 బుధ	పంచమి	రా 12.13 గంటలవరకు	
	పూర్వాషాఢ	రా 2.48 గంటలవరకు	
12 గురు	షష్ఠి	రా 11.47 గంటలవరకు	
	ఉత్తరాషాఢ	రా 2.36 గంటలవరకు	
13 శుక్ర	సప్తమి	రా 10.28 గంటలవరకు	
	శ్రవణం	రా 1.42 గంటలవరకు	

—విమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

కలిగిరి రిజర్వాయరు నీటిమట్టం

20 అడుగులకు మించిన వర్షాకాలంలో ప్రమాదకరంగా వుంటుంది!

శ్రీ మేనకూరు బలరామిరెడ్డి

1885 సంవత్సరం ప్రభుత్వం పెన్నకు సంగంవద్ద ఆనకట్టకట్టుటయూ కలిగిరి రిజర్వాయర్ కు 18 అడుగులు నీటిమట్టమును ఏర్పాటుచేసి హెడ్ స్లూయిసులు, కలుజులు నిర్మించి భూములను ఆక్వాయర్ చేసి చెరువుకట్టను అభివృద్ధిచేసిరి.

దరిమిల్లా 1900 సంవత్సరం యీకల చెరువు హెడ్ స్లూయిసులు, కలుజులు యంత్రసహాయంతో అభివృద్ధి చేయక యేపారశాఖవల్లనో కట్టను పట్టిపోట్టి 18 అడుగులనుంచి 21½ అడుగుల వరకు నీటిమట్టమును పెంచి రివిట్ మెంటు వగైరాలను కల్పించిరి. చెరువుకు నీరుసప్లయి అయ్యే పెయిడ్ కాలువలలోవుండే చెరువులను తీసివేసి కేటంచేసి రైతులకుసాగుబడికి ప్రభుత్వం యిచ్చివేసినది.

యీ ప్రాంతములలో వర్షములు ఎక్కువగా కురియుచుండు అక్టోబరు, నవంబరు, డిసెంబరు మాసముల మధ్యకాలములో 21 అడుగులు నీరు పెట్టియుండినప్పుడు, యంత్రములతో హెడ్ స్లూయిసులు, కలుజులు అభివృద్ధి చేయనందున, వర్షములధికముగా కురిసినను, గాలి కొట్టినను చెరువుకు అపాయములేకుండా వుండగలందులకై చెరువునీటిమట్టమును వెంటనే తగ్గించుటకు కొండాయగుంటవద్ద ఒక ఎస్కేప్ చానలుద్వారా నీరు బయటకుపోయ్యే ఏర్పాటు చేయబడినది. ఆ చానల్ వెడల్పు తక్కువైనందున దానిగుండా ఎక్కువనీరు బయటకుపోదు. మరియు వెడల్పు చాలతక్కువగా వున్నందున, పొర్తిగా మరమ్మతు లేనందున, పడమర, దక్షిణం, ఉత్తర భాగములలో క్యాచ్ మెంటు ఏరియానుంచి వచ్చివడే వర్షముల నీరుపోవుట చాలాకష్టముగావుంది. చెరువు కలుజులు ఎత్తుట వల్ల మరికొంతనీరు ప్రవహించి మరికొంత సమీపంలోనున్న గ్రామాదులలోని ప్రజల నివాసగృహములకు, ఆస్తులకు నష్టములుకలిగి, పంటపైరులు చెడిపోయి, రైతులు విపరీతమైన నష్టకష్టములకు గురియగుచున్నారు. మురుగునీరు కొన్నిసమయములలో కలరా వ్యాపించుట జరుగుచున్నది. 1933 సంవత్సరంలో డిసెంబరు మాసములో చెరువులో 20 అడుగులు నీరు లేకపోయినను, యెక్కువ గాలికొట్టబోయినను రిజర్వాయర్ పల్లాపుకలుజులు తెగిపోయి మరికొంత సమీపంలోనున్న గ్రామాలలో ఇండ్లు, పంటలు వగైరా ఆస్తులకు విపరీతమైన నష్టములు సంభవించుట జరిగినది. అప్పుడు గవర్నమెంటువారు చాలా ద్రవ్యమును ఖర్చుచేసి పల్లాపుకలుజులను మరలా కట్టించినారు. ఆ విషయమై ప్రభుత్వం గమనించుటలేదు.

1910 సంవత్సరమునుంచి యిప్పటి వరకు అక్టోబరు, నవంబరు, డిసెంబరు మాసముల కలిగిరి రిజర్వాయర్ గేజి రీడింగులను పరిశీలించినచో ఏ మాసములో ఎంత గేజివుంటూవచ్చినది, ఏ, ఏ నెలలో ఎంత వర్షము కురిసినది, ఏ, ఏ, సంవత్సరములో కలుజులు ఎత్తుచూ వచ్చినది తెలియగలదు. అక్టోబరు మధ్యకాలమునుంచి డిసెంబరు మధ్యకాలమువరకు రిజర్వాయర్ లో 20 అడుగులకుపైన నీటిమట్టము పెంచితే ఆకాలములో అధికవర్షములు, తుపానులు సంభవించినచో రిజర్వాయరుకు పెద్ద నష్టములు సంభవించవచ్చునేమో, ఎస్కేపు కాలువలు వెడల్పు తక్కువైయున్నందున నీరు సులభముగా బయటకుపోవు వసతిలేనందునను, అనుభవములో సహజముగా 20 అడుగులకు మించి చెరువుకు నీరు పెట్టకపోయినను డెల్టా క్రింద మొదటి కారు పైరులు పండును. డెల్టాలో రెండవకారు ఫలింపును అభివృద్ధిచేయవలెనను వుద్దేశ్యముతో 21 అడుగులనీరు పెట్టుచున్నారు. అట్లు పెట్టుచూ రెండవకారుకు నీరు యిచ్చే విస్తీర్ణముకంటె చాలఎక్కువ విస్తీర్ణం మొదటి కారుకంటు ఫలింపులయ్యే భూములు పైరుమీద ఎక్కువగా వెల్లువ ప్రవహించుట వల్ల పంటలు ఎక్కువగా ఫలించక రైతులకు చాలా నష్టములు కలుగుచున్నవి. కావున అక్టోబరు మధ్యకాలమునుంచి డిసెంబరు మధ్యకాలమువరకు చెరువుకు 21 అడుగుల నీరుపెట్టక 20 అడుగుల నీరుపెట్టవలసినదిగా అనేకపర్యాయములు తెలియపరచుకొనుచుండినను పై సందర్భములు గమనించక రిజర్వాయరుకు పైభాగములోవుండే చెరువుకలుజులు నీరు పారుచుండు లోతువములలో కూడా వుదాసీనముగా ఎప్పుడూ 21 అడుగులనీరు రిజర్వాయరుకు పెట్టుచుండుటయే చాలాలోపనియము.

ఇంతటపైనా పై సందర్భములను గమనించి పై మాసములలో 21 అడుగులనీరు పెట్టక, 20 అడుగులవరకే నీరు పెట్టుచుండులాగున ప్రభుత్వం ఏర్పాటుచేయవలెను. అట్లుగాక రిజర్వాయరుకు 21 అడుగులు నీరుపెట్టుట కొన్ని సమయములలో రైతులకు ప్రాణాపాయము. 1915, 1916, 1927, 1928, 1932, 1934 సంవత్సరములలో చెరువులో 20 అడుగుల నీరు లేకపోయినను తుపానులవల్ల పై సంవత్సరములలో చెరువుకు నష్టములు సంభవించినందున ప్రభుత్వము చాలా ద్రవ్యమును ఖర్చుపెట్టి మరమ్మతులు చేసియున్నారు.

పై సందర్భములను గమనించి ప్రభుత్వము యీక్రింది సూచనలను, సలహాలను గమనించి కార్యనిర్వాహణము నిర్ణయించవలెను.

(1) పెయిడ్ కాలువలలోని దాళ్ళను తెగగొట్టినందున కలిగిరిరిజర్వాయరు చాల భాగము పూడిపోయినందున క్రిందిచెరువులను సాగుబడికి నిర్ణయించినందున యెక్కువగా సాగుబడిచేసికొనుటకు వీలులేకపోవుచున్నది. గాన వడక, కర్నూలు కాలువను వెడల్పుచేయించి మురుగుగానే పెన్నకు నీరు యెక్కువగా వచ్చునట్లుల ఏర్పాటుచేయుడం అవసరము.

2. సోమసీలవద్ద పెన్నకు డామొకట్టి శ్వర్ధమాగా సముద్రమునకు పోవునీటిని స్టోరుచేసి క్రొత్తభూములు సాగుబడి అగునట్లు చేసిన ఎడల ప్రభుత్వమునకు అదనముగా శివిస్తా వచ్చును. ఈయేర్పాట్లకు కాబడు ఖర్చులో కొంతభాగం రైతులు భరించునట్లులచేయుడం అవసరము.

3. అపాయపరిస్థితు లేర్పడిన త్వరలో రిజర్వాయరునుండి నీరు బయటకుపోవుటకు కొండాయగుంట కాల్వను, మరికొంత వెడల్పుచేయించడం అవసరం.

4. డెల్టాప్రాంతములోని మురుగుకాల్వలకు గేటువలకలిగించి రీడింగులెక్కువ లేకుండాని తీర్చి, పైభాగములోని పాగుబడి భూములకు ఇంకను మిగిలివున్న పోట్ల, అనీటిని వుపయోగకరము వట్లు చేయవలెను. అట్లుచేసినచో క్రొత్త భూములు సాగుబడియయి ప్రభుత్వమునకు ఎక్కువ రివిన్యూ లభించును.

పై సూచనలు ప్రభుత్వము వెంటనే పరిశీలనగావించి అమలుపరచుట కుద్యమించవలయును. ప్రభుత్వము వుదాసీనం వహించినచో రైతులు ఎక్కువ నష్టములకు, బాధలకు లోనౌదురు.



డోంగ్రేగారి
బాలామృతము
బలహీనమైన బిడ్డలకు
పుష్టియున్ను బలమున్ను
ఆరోగ్యమునిచ్చును

తక్కువధనంతో తక్షణవుపయోగం

ఆత్మకూరు తాలూకాలో చెరువుల మరమ్మత్తునుగూర్చి శాసనసభ్యుడు కొండయ్యగారి సూచన

నూతన ఆంధ్రప్రభుత్వం ఏర్పడినేవరయినా తమ ఇబ్బందులు తొలగుతాయని ఆశించిన రైతాంగమునకు నీటికొరతను తీర్చవలసిన బాధ్యత నేటి రాష్ట్రప్రభుత్వంపై ఆధారపడి వుంది, ఆంధ్రరాష్ట్ర మంత్రులు యీ మధ్య ప్రకటించిన ఒకటిరెండు ప్రకటనలలో పెద్దవి ముఖ్యంగా మైనరు ప్రాజెక్టుల పెంపొందించి తక్షణ నీటిసదుపాయముల కలిగించను ప్లాను చేస్తున్నట్లు ధ్వనించుచున్నది.

నెల్లూరు జిల్లాకు సంబంధించినంతవరకూ అత్యవసరంగా వుపయోగపడగలిగిన మైనరు ఇరిగేషన్ పనుల పూర్తిచేయవలసిన అవసరం ఎంతోవుంది. సంగంకొండ - సోమశిలప్రాజెక్టులు కట్టి అమలులోకివచ్చి వాటి క్రిందకూడా వినియోగపడే కాలువలు - చెరువులు అనేకం వున్నాయి అందువల్ల తక్షణం మైనరు ఇరిగేషన్ పనులు ప్రారంభించడంతో రైతాంగమునకు నీటివసతి, కూలీలకు పనికూడా చూపించిన వారవుతారు.

ఆత్మకూరు - కావలితాలూకాలలో దాదాపు 39 మైనరు ఇరిగేషన్ పనులు పరిశీలన పూర్తి అయి. ఎస్టిమేట్లుకూడా చేసివున్నవి. ఆత్మకూరు చెరువు అభివృద్ధిప్లాను ప్రకారం, ఎర్రపల్లె చెరువుల నిర్మాణం, బొమ్మవరం చెరువుకు సప్లయిఛానలు, అగ్రహారం క్రొత్తచెరువు, సిద్ధిరాజు చెరువుస్కీము, అమ్మవరం, గుంపర్లపాడు సప్లయిఛానలు, కొమ్మి సర్వేపల్లి చెరువుకు సప్లయి, కలిగిరి చెరువుకు సప్లయి, రాళ్లపాడు లెవల్సు పెంచడం, పేజర్ల క్రొత్తకాలువ లాంటివి గాకుండా, పిల్లాపేరు రీమోడలింగు, కలిగిరి రిజర్వాయర్ ను రీమోడల్ చేయుట, కాలువ వెడల్పుచేయడం, చెరువుకట్టను పెంచడం, తూములు లెవల్సు మార్చడం, సంగం ఆనకట్టపై వట్లర్లు పెంచడం మొదలైన పనులు తక్షణం చేయవలసివుంది. అంతేగాకుండా- సోత్రియం, ఇనాంగ్రామాలలో చాలాచెరువులు ఇంకా రిపేర్లు జరగవలసివుంది. వాటిని బాగుచేయించను పూనుకోవడం లాంటివి ఆంధ్రప్రభుత్వం తక్షణ కార్యక్రమంక్రింద తీసుకొని పనిచేయించవలెను. తక్కువధనంతో తక్షణ ఉపయోగమునగల పై పనులు కలిగించిన యే పెద్దప్రాజెక్టువచ్చినా దానిక్రింద సప్లయి నిలకడగా యివి వుపయోగపడే పనిని సులభంకూడా చేయగలవు. యీ విషయంలో ఆయాతాలూకా ప్రజలు తమ స్థానిక సమస్యలపై వివరమైన సమాచారమును సేకరించి మైనరు ఇరిగేషన్ పనులకైతేరక ఆందోళన సాగించవలెను.

—జి. సి. కొండయ్య,
ఎం. ఎల్. ఏ.

కుష్టు — బొల్లి
వగైరా మేహపుర్పులు — సెగ — సవాయి
వ్యాధులకు గ్యారంటీ చికిత్స.
క్యాటలాగు ఉచితం.
జి. వి. రెడ్డి & కో., [రిజిష్టర్డు]
"ఆర్యౌషధశాల"
గోపాలపురం :: కొవ్వూరుతాలూకా.

పక్షవాతమునకు
PARALYSIS CURE (REGD)
(Trade Mark No. 154754)
మామందు అమోఘంగా పనిచేస్తుంది.
ఆ వ్యాధినుండి మిమ్ములవిముక్తిచేస్తుంది
దిగులుపడవలదు. వాతంమందు రు 7 లు.
బొమ్మా జితేంద్రి
(బొమ్మా కేశవులు కుమారుడు) నెల్లూరు.

నమ్మకమయిన నగలవర్తకులు
గుండాల పేరారెడ్డి
చిన్నబజారు - నెల్లూరు.
మీరు కావలసిన నగలు సిద్ధముగా తయారు
చేయబడి యున్నవి. శీఘ్ర ఆర్డరుయిస్తే
వెంటనే చేసి యివ్వబడును

గనోక్వీల్
అన్ని సెగలకు గంటలలో గుణము
ఈశ్వరఫార్మసీ, రాజమండ్రి

కర్నూలు: వార్తలు వ్యాఖ్యలు

- తిమ్మారెడ్డిగారి శ్రీకాకుళం సంచార అంతర్యం?
- సర్కార్లతో తులతూగే కర్నూలువారి అపూయిత్యం!
- రాష్ట్రకాంగ్రెస్ కార్యవర్గ వర్గ సంఘాల తీర్మానం
- రాజధాని విషయమై పంతులు, రెడ్డి ప్రకటనలు

స్థానిక, వ్యవసాయ శాఖామంత్రి శ్రీ పెద్ది రెడ్డి తిమ్మారెడ్డిగారు ఆరవ తేదీనుండి శ్రీకాకుళం జిల్లాలో మూడురోజులపాటు పర్యటించబోతున్నారు.

అందుమూలంగా మంత్రుల పర్యటనలకులేని ప్రత్యేక రాజకీయ ప్రాముఖ్యం తిమ్మారెడ్డి గారి యీసంచారానికి వుందని విజ్ఞులు వూహిస్తున్నారు.

కోటిరెడ్డిగారు గోదావరిజిల్లాలు తిరిగితే యెవ్వరికీ యేలాంటి అనుమానమూ కలుగలేదు. విశ్వనాథంగారు విశాఖ మొదలు, మద్రాసు వరకు సంచరించినా, సంజీవరెడ్డిగారు కాళహస్తి మొదలు, కర్నూలువరకు - మధ్యలో తిరుపతి స్వామిని సేవించుకొని - ప్రయాణం చేసినా, ప్రకాశంపంతులు, పట్టాభిరామారావు గారలు మద్రాసునుంచి కదిలినా ఎవ్వరూ ఏమివూహాగానాలు చేయలేదు. చేసే అవకాశము కూడా లేదు.

తిమ్మారెడ్డిగారు వృద్ధమాణిక్యం వెళ్ళి వచ్చినా ఎవరూ ప్రత్యేకంగా గమనించలేదు. కాని తన నియోజకవర్గం, తన జిల్లాను వదలి, ఒక్కసారి శ్రీకాకుళం పర్యటన చేసేసరికి అపోహ కలుగుతున్నది. తిమ్మారెడ్డిగారు మంత్రిఅవగానే గోదావరి డెల్టాప్రాంతాల్లో వ్యవసాయశాఖ చేయదగిన సహాయాన్నిగూర్చి పరిశీలించుటకు ఆ జిల్లాలలో పర్యటించ బోతున్నానని అప్పుడు ప్రకటించి, ఇప్పుడు దానిని వదలి, ఏమి అవసరంలేని శ్రీకాకుళంలో కార్యక్రమం నిర్ణయించుకోడం అనుమానానికి ఆస్కారం కల్గిస్తున్నది.

రాజధాని ప్రశ్న, స్పీకరు ఎన్నిక పెద్ద గండాలుగా నేడు ఆంధ్రమంత్రివర్గం ముందున్నాయి. పైకి ఎంత ధైర్యంగా కనుపించినా, మంత్రివర్గానికి శాసనసభలో తగిన బలంలేదనే భయం నాయకులను ఒకవంక పీడిస్తూనేవుంది. తనతో కూడా వస్తారన్న సభ్యులను తిమ్మారెడ్డి గారు తీసుకురాలేకపోయారు. ఈ అపకీర్తిని యేలాగైనా తగిన ప్రయత్నంచేసి తన మాట దక్కించుకోవద్దా! అందుకే, లోక్‌పార్టీ బలంగా వున్న శ్రీకాకుళంలో తిమ్మారెడ్డిగారి పర్యటన అని రాజకీయజ్ఞులు వూహిస్తున్నారు. ఈవూహాగానం ఎంతవరకు యదార్థమో ఏమో చూడవలసివుంది.

అసలు లోక్‌పార్టీ సభ్యులను విడదీయుటకు తిమ్మారెడ్డిగారు ఆ మధ్య కర్నూలులో తీవ్రంగానే ప్రయత్నంచేశారట. తానుకున్న ఆరు, ఏడుమంది సభ్యులచేత, తనను బలపరస్తున్నట్టు సంతకాలు పెట్టించుటకు కృషి చేశాడట. కాని, - విచారించవలసిన విషయం - చిత్తూరు జిల్లానుండి వచ్చిన సింగారం గారుకూడా సంతకం పెట్టకపోవడమే!

తిమ్మారెడ్డిగారి పర్యటన వుద్దేశ్యం పైన వివరించినదే అయి -, ఆ ప్రయత్నం విరమించుకోమని తిమ్మారెడ్డిగారిని కోరుతున్నాము. అలాంటి ప్రయత్నాలవల్ల అనుకున్న లాభం లభించకపోగా, అనవసరంగా అభిప్రాయభేదాలు మరింత పెరుగుతాయి.

మంత్రి అయిన తర్వాత లోక్‌పార్టీ యెడ తిమ్మారెడ్డిగారి ధోరణిచూస్తే, ఆయన యీ ప్రయత్నానికి పూనుకుంటాడని మేమనుకోము. పరిస్థితుల ప్రాబల్యంవల్ల తాత్కాలికంగా ఎడబాటు సంభవించినా పార్టీనుండి తప్పుకోవాలనే అభిప్రాయం ఆయనకున్నట్టులేదు. 1951 రాష్ట్రకాంగ్రెసు అధ్యక్ష ఎన్నికలో, ప్రచారానికి బయలుదేరిన మంత్రుల చర్యలను నిరసించిన తిమ్మారెడ్డిగారే యీనాడు ఆ పని చేస్తారనుకోలేము.

* * *

రాజధాని సమస్య మంత్రివర్గ వైఖరి

రాజధాని సమస్య విషయంలో మంత్రివర్గ వైఖరినిగూర్చి ముఖ్యమంత్రి ప్రకాశంగారు స్పష్టంగా ప్రకటించివేశారు. రాజధాని ఎక్కడయితేనేం, దానికి మంత్రివర్గంతో సంబంధమేమిటి? అని ఆయనన్నారు. అంటే యీ సమస్యలో ప్రతిపక్షపార్టీలు నెగ్గినా, అది అవిశ్వాస తీర్మానంగా పరిగణించరన్నమాట. ఉపముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారుకూడా కొంతవరకు ధోరణి మార్చుకున్నారు. కాని ఆయనకటీకల అలవడిన ఆ నిరంకుశధోరణి మాత్రం పోలేదు. 30 తేది ఆయన పత్రికావిలేకరులతో ప్రసంగిస్తూ, రాజధానివిషయంలో తాము ప్రతిపక్షాలకు అవకాశమిస్తామని, తాము యిష్టపడలేకపోతే శాసనసభనే సమావేశపరచవలసిన అవసరంలేదని, తమను యేశక్తీ సమావేశపరచమని నిర్బంధం చేయలేదని ఆయనన్నారు. పెద్ద బాధ్యతలు ఒప్పుకున్నవారు, చాకచక్యంగా, పూర్తిగా మాట్లాడడం నేర్చుకోవాలగాని, నిరంకుశంగా మాట్లాడినందువల్ల వచ్చేలాభమేమిటి? ఈ సమస్యపై సంజీవరెడ్డిగారి అభిప్రాయానికి, ప్రకాశంగారి ధోరణికి తేడా వున్నా, ముఖ్యమంత్రిమాటకే మనం ఎక్కువ విలువ యివ్వవలసి వుంటుంది. ఆంధ్ర ముఖ్యమంత్రి యీ విషయములో యీ నిర్ణయానికి రావడము ముదావహం. మేము మొదటినుండి సూచిస్తున్నట్టు స్వేచ్ఛగా నిర్ణయం కావలసిన యిలాంటి సమస్యలు మంత్రివర్గానికి ముడిపెట్టుకోడం విజ్ఞతగావుండదు!

* * *

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గసమావేశం

1 తేదీ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం జరిగింది. సంస్థపునరుజ్జీవనానికి సంబంధించిన సమస్యలు చర్చించారు. రైతు, యువజన, విద్యార్థి, చేనేతపనివారల వర్గసంఘాలలో కాంగ్రెసు పనిచేయాలని తీర్మానించుకున్నారు. ఇది యెంతైనా హర్షించదగిన విషయం. కాంగ్రెసు [illegible] బలపడుతూ [illegible] పోయివుండి. పాతకాంగ్రెసు వాదులకు [illegible] వదలిపోయింది. శ్రీ [illegible] శ్రీ [illegible] కాంగ్రెసులో ప్రజాసేవ [illegible] కార్యక్రమం [illegible] నిలిచి పూర్వాన్ని [illegible]. దానికి మార్గం అన్నివర్గసంఘాలను సమీకరించి పనిచేయడమే!

ఈ సందర్భంలో ఒక్క విషయాన్ని విస్మరించలేము. కాంగ్రెసుకు యువజనబలాన్ని చేకూర్చగల, చేకూర్చిన, యీ వర్గసంఘాలను ప్రోత్సహించిన రంగాగారిని, యీనాటి రాష్ట్ర కాంగ్రెసు అధిష్ఠానవర్గం ఆనాడు నిశితంగా దుయ్యబట్టింది. కాంగ్రెసుకు పోటీగా రంగా యీ వర్గ సంఘాలను లేవదీస్తున్నాడని ఢిల్లీలో కూడా - హైకమాండుదృష్టికి పోయేటట్లు - బ్రహ్మాండంగా కరపత్రాలుకూడా వేసి గలభా చేశారు. కాని ఆనాడు వారి అనుభవంలేని, [illegible] తో జరిపిన యీ విమర్శలకు బాధపడవలసివచ్చింది. తమ పొరపాటును గుర్తించి, కాంగ్రెసుకు బలాన్ని చేకూర్చుటకు, కాంగ్రెసుసందేశాన్ని ప్రజలలోకి తీసుకొనిపోవుటకు యీనాడైనా యీ వర్గ సంఘాల నిర్మాణానికి పూనుకుంటున్నందుకు వారిని అభినందిస్తున్నాము.

* * *

రాయలసీమ పత్రికల, ప్రజల ధోరణి

బెదరింపులు, హెచ్చరికలు, ఆందోళనలు, రచ్చలలో సర్కారుజిల్లాలవారికి ఏమాత్రం తీసిపోమని రుజువుచేస్తున్నవి రాయలసీమ పత్రికలు, ప్రజలుకూడా! రాయలసీమఅంతా [illegible] వారపత్రిక యిటీవలె. కర్నూలు ఆంధ్రరాజధాని అయినతర్వాత - కర్నూలునుండి ఒకటి వెలసింది. 'రాయలసీమ అభివృద్ధికై కృషి చేయు వారపత్రిక' అయినా, ప్రాంతీయ తత్వాలకు ఆస్కారం లేకుండా, కొంత స్థిమితంగా వ్రాతలు సాగిస్తే బాగుంటుంది. రాజధానిలాంటి సమస్యలు యావత్ రాష్ట్రదృష్టితో పరిష్కారం కావలసినవే గాని, పుకార్లతో, ప్రాంతీయ తత్వాలతో జరుగవలసినవి గావు. సర్కారువారు వెర్రివాదం చేస్తున్నారంటూ, రాయలసీమవారు పిచ్చిప్రేలాపనలకు దిగితే ఎంతనలుగా వుంటుంది? ఇలాంటి వ్రాతల వల్ల ఎవరుగానీ సాధించేదేమి వుండదు. కర్నూలునుండి వెలువడే యీ వారపత్రిక గత వారం వ్యక్తిగతంగా ఒక దినపత్రిక సంపాదకునిపై విరుచుకపడింది. లోక్‌పార్టీపై ఏవేవో ఆరోపణలు గావిస్తున్నది. లచ్చన్నను వ్యక్తిగతంగా నిందిస్తున్నది. యదార్థంగా చెప్పవలసివస్తే యీ రాజధానిప్రశ్న అంతే నిష్పాక్షికంగా ఆలోచించడం జరుగలేదు. విశాఖపట్టణం రాజధాని కావాలని వెలిబుచ్చిన [illegible]రెడ్డిగారు, రాయలసీమ పాప్యులారిటీ కొరకు తన అభిప్రాయాన్ని మార్చుకున్నారు. ఆ మార్చుకోడంలో కూడా రాయలసీమ శాసనసభ్యులు, స్థానిక సంస్థల అధికారులు ఏకగ్రీవంగా నిర్ణయించిన తరువాతనే. [illegible] లోక్‌పార్టీవారు [illegible] కారణంతో. [illegible] రంగాగారుగాని, లోక్‌పార్టీ వారుగాని ఆదినుండి రాయలసీమపట్ల ప్రత్యేకాభిమానాన్ని చూపుతున్నా, తమ ప్రాంతంలో [illegible] యిన్నా, తమ పార్టీని దెబ్బతీయుటకు దానిని [illegible] పోసికొవ్వూరులో పట్టుదల వారితో వచ్చింది. విశ్వనాథంగారు మొదలు విశాఖను ప్రతిపాదించినా, ప్రకాశంగారి ముఖ్య మంత్రిత్వంలో సంతన వ్యక్తిగత అభిప్రాయాన్ని త్యాగంచేసి, కర్నూలు అంగీకరించారు. ఈవిధంగా యీ రాజధాని సమస్య పార్టీల పట్టింపులుగా పరిణమించిందే గాని, దీర్ఘంగా ఆలోచించిన మీదట నిర్ణయం జరుగలేదు. అందువల్ల దీన్నిగూర్చి అన్నిపార్టీలు తిరిగి కూలంకషంగా చర్చించి ఒక నిర్ణయానికిరావడం బాగుంటుంది.

అంతేగాని, కర్నూలు వర్తకులు తీర్మానించినట్లు దిన పత్రికలను బహిష్కరించినందువల్ల, లేక సంద్యాలసభలో విమర్శలు సాగినట్లు సాగినందువల్ల, అది మరింత క్లిష్టంగావడమే గాని, సులభంగా పరిష్కరింపబడుటకు తోడ్పడమివ్వదు. ఈ సత్యాన్ని [illegible] వారు గమనించడం అవసరం.

* * *

రాజధాని వార్తలు

పంచవర్ష ప్రణాళికలో చేర్చుటకు ఆంధ్ర మంత్రివర్గం 10 ముఖ్యమైన స్కీములను కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసింది. అందులో నందికొండ, సిద్ధేశ్వరం, గండికోట, సోమశిల, కృష్ణరెగ్యులేటర్‌బ్రిడ్జి, వంశధార ప్రాజెక్టులు వున్నట్టు తెలుస్తున్నది.

* * *

కర్నూలులో ప్రభుత్వ భవనాల నిర్మాణార్థము 5 లక్షలను ప్రభుత్వము [illegible] చేసింది. రాజధానివిషయమై ఖచ్చితమైన నిర్ణయము జరిగినతర్వాత భవనాలనిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారట.

* * *

రాజకీయబాధితుల భూముల విషయములో రాజాజీవిధానాన్ని ఆంధ్రమంత్రివర్గం అనుసరించబోవడం లేదని, దానిని పునఃపరిశీలించి యివ్వదగినవారికి ఇళ్ళఏర్పాటు చేయవచ్చునని తెలుస్తున్నది.

* * *

ఆంధ్ర తాత్కాలిక రాజధానిగా రూపొందించుటకు కర్నూలుపై ఇప్పటివరకు 49,41,000 రూపాయలు ఖర్చుపెట్టినట్టు ముఖ్యమంత్రి ప్రకాశంపంతులుగారు వెల్లడించారు. దీనితో కోటిరూపాయలకు పైగా [illegible] వాదనకు ఆస్కారంలేకుండా పోయింది.

* * *

కర్నూలులో ప్రత్యేకంగా పోస్టల్ సర్కిల్ 1 తేదీ నుంచి పనిచేస్తున్నది.

* * *

ఆంధ్రప్రభుత్వ చిహ్నాన్ని మార్చుటకు తలపెట్టారు. అమరావతి స్తూపంలోని ధర్మచక్రం, పూర్ణకుంభం పైన అశోక సింహాలు వుంటున్నట్లుగా, గుండ్రని ఆకారంలో చిత్రించాలని ప్రముఖ చిత్రకారుల సహాయాన్ని ఆహ్వానించింది. అంగీకరింపబడ్డ చిత్రానికి తగిన బహుమానము యివ్వబడుతుంది.

పర్యాలోకనం

[3వ పేజీకొరవ]

కలసింది. ఇంతమాత్రానికి శాంతిభద్రతలకు భిన్నంగా [illegible] విద్యార్థుల చర్యలను [illegible] యూనివర్సిటీ అధికారుల [illegible] విద్యార్థులు, యూనివర్సిటీ అధికారులు [illegible] సమర్థనీయం కాదు.

Edited, Printed and Published by N. Sree Ramamurthy, at the Zamin Ryot Power Press, 170, Thipparajuvari St. Nellore.